నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 25 మే 2023
1

8 మందిపై పిచ్చికుక్క దాడి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో బుధవారం ఉదయం 8 మందిపై పిచ్చికుక్క దాడి చేయగా గాయాలపాలైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పీహెచ్‌సీ వైద్యాధికారి సుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చల్వాయి గ్రామానికి చెందిన ఎనిమిదిమందిపై పిచ్చికుక్క దాడి చేసింది. ఇందులో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. వారికి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం ములుగు పెద్దాస్పత్రికి తరలించారు.ప్రజలు పిచ్చికుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సూచించారు.

అంబటిపెల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిగా మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధకారిగా మడక మనోహర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తామన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధి ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, హెల్త్ సూపర్వైజర్ మసుక్ అలీ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భూకబ్జాల కేసుల్లో గందరగోళం!



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సివిల్ కేసులు పరిష్కరించబడవు' అని ప్రతి పోలీస్ స్టేషన్‌లో బోర్డులు పెట్టిన సందర్భాలున్నాయి. నేడు అందుకు భిన్నంగా సివిల్ కేసుల పరిష్కారానికి పోలీస్‌స్టేషన్‌లు, ఏకంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమే వేదికగా మారింది. భూ కబ్జాలు అధికంగా ఉన్నాయని, బాధితులకు న్యాయం చేస్తున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ స్వయంగా ప్రకటించిన విష యం విదితమే. ఈ కేసుల పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్ విభాగాన్ని వినియోగిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రాజకీయ నేపథ్యం లేకుండా ఎవరూ భూకబ్జాలు చేస్తున్న దాఖలాలు లేవు. ప్రత్యక్షంగా కబ్జాల్లో మమేకమవుతున్న వారిపై కేసులు పెడుతున్నా, తెర వెనుక వారికి అండగా వున్న వారిపై మాత్రం కేసులు పెట్టకపోవడం విమర్శలకు తావిచ్చింది. ఇంతేజార్‌గంజ్, ఎనుమాముల, హసన్‌పర్తి, కెయు పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఇలాంటి సంఘటనలు జరిగాయి. బాధితులకు న్యాయం చేస్తున్నామని ప్రకటిస్తున్నా పలువురు పోలీసు అధికారులను పోలీసు కమిషనరే సస్పెండ్ చేసిన దాఖలాలున్నాయి. మరికొందరు ఇన్స్‌పెక్టర్లకు స్వయంగా పోలీసు కమిషనరే హెచ్చరించిన సందర్భాలున్నాయి.

నగరంలోని ఇంతేజార్‌గంజ్, ఎనుమాముల, హసన్‌పర్తి, మడికొండ, కాజీపేట, కెయు పోలీసు స్టేషన్‌ల పరిధిలో భూదందా జోరుగా జరుగుతోంది. వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి. రంగనాథ్ సదుద్దేశంతో భూకబ్జాలపై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని సంకల్పించినా, ఇదే అదునుగా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను తమకనుకూలంగా మలుచుకుంటున్నారు. ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో దేశాయిపేటలోని ఓ భూమి వ్యవహారంలో అసలుదారులపైనే కేసులు పెట్టి, టాస్క్‌ఫోర్స్ అదుపులోకి తీసుకొని కొట్టి మరీ అరెస్ట్ చేసి రిమాండ్ చేసిన అధికారులు, ఎనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన మరో భూ దందాలో కీలకపాత్ర పోషించిన వారిపై కేసులు పెట్టారే కాని నేటికీ వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచకపోవడం గమనార్హం. ఇంతేజార్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో సర్కార్ పట్టా కలిగిన ఒక దళితుడిని ఏకంగా సిఐ బెదిరించి నకిలీ పత్రాలు సృష్టించిన వారికి మద్దతునిచ్చి ప్రహరీ గోడను నిర్మించుకునేలా వ్యవహరించారు. ఈ వ్యవహారం పోలీసు కమిషనర్ దృష్టికి పోలేదా ? లేక సదరు ఇన్స్‌పెక్టర్‌కు పోలీసు కమిషనర్ అండదండలున్నాయా ? అనే విషయంలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రైవేటు టీచర్ భూమి వ్యవహారంలో పోలీసులు కేసులు పెట్టినా అరెస్ట్ చేయకపోవడం, రిమాండ్‌కు పంపకపోవడం గమనార్హం. సదరు ఇన్స్‌పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినా, క్షేత్రస్థాయిలో ప్రైవేటు టీచర్‌కు నేటికీ న్యాయం జరుగలేదని తెలుస్తుంది.

రెవెన్యూ, పోలీసుల మధ్య పెరుగుతున్న అంతరం

వరంగల్ పోలీసు కమిషనర్ నిర్ణయాలు రెవెన్యూ, పోలీసు శాఖల మధ్య అంతరాన్ని పెంచుతుంది. మొన్నటి వరకు భూకబ్జాలపై దృష్టి సారించిన పోలీసు కమిషనర్ స్వతహాగా సివిల్ కేసుల్లో జోక్యం చేసుకుంటుండగా, తాజాగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ తరుగు తీస్తే కేసులు తప్పవంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఈ విషయంలో రైతులకు న్యాయం చేయడానికే పోలీసు కమిషనర్ చర్యలు తీసుకుంటున్నట్లు కనపడినా, ఇందుకు సివిల్ సప్లయిస్, రెవెన్యూ శాఖలు చర్యలు తీసుకోవడానికి అధికారాలున్నాయి. అంతేకాకుండా సివిల్ కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దనే నిబంధనలున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులే పలు సందర్భాల్లో సివిల్ కేసుల్లో జోక్యం చేసుకోవద్దని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలిచ్చిన సందర్భాలు కోకొల్లలు. ఇందుకు భిన్నమైన పరిస్థితి వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో నేడుండడం విస్మయాన్ని కలిగిస్తుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పోలీసు అధికారులు తనిఖీలు చేయడం పట్ల జనగామ జిల్లాలోని రైస్ మిల్లర్స్ సమావేశం ఏర్పాటు చేసుకొని కొనుగోళ్ల బంద్ చేయడానికి సన్నద్ధమయ్యారు. ఇలా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో రెవెన్యూ సంబంధిత అంశాలపై పోలీసు అధికారులు జోక్యం చేసుకోవడం పట్ల రెవెన్యూ శాఖాధికారులు సైతం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- దశాబ్ది ఉత్సవాలు ముగిసే లోపు సమస్య పరిష్కరిస్తాం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హనుమకొండ

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ముగిసే లోపు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నూతనంగా గెలుపొందిన వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆద్వర్యంలో అభినందన సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఎంతో కాలంగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాల సమస్యను తెలంగాణ దశాబ్ది ఉత్సవాల లోపే అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. హనుమకొండ ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రంగా ఉండడం వల్ల మీడియాకు చెందిన అత్యధికులు తన నియోజకవర్గంలోనే ఉన్నారని, అందరికీ ఇండ్ల స్థలాలు అందించేందుకు ప్రెస్‌క్లబ్, జర్నలిస్టుల సొసైటీల సహకారంతో ముందుకు సాగుతామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని, తాను మొదటి నుండి జర్నలిస్టుల పక్షపాతినేనని అన్నారు జర్నలిస్టుల సమస్యలను తప్పక పరిష్కరిస్తామని, అందుకు యూనియన్‌లు కూడా సహకరించాలని కోరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో ఇప్పటికే పలు మండలాలలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించామని, మిగిలిన మండలాలలో కూడా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం తన నియోజక వర్గం పరిధిలో భూమిని గుర్తించడం కూడా జరిగిందని, త్వరలోనే దానికి కార్యరూపం రానుందని అన్నారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తమ యూనియన్ ఆద్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాలలో ప్రెస్ క్లబ్ లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ప్రెస్ క్లబ్ లు రిక్రియేషన్ క్లబ్ లుగా ఉంటూనే జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య లతో పాటు కార్యవర్గాన్ని మెమెంటో, శాలువాలతో ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే టీఎన్జీవో, టిజివో, ఉద్యోగ, ప్రజాసంఘాలు, స్వచ్చంద సంస్థల ఆద్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షత వహించగా వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవిందర్ రావు, ఏపి ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, జాతీయ రాష్ట్ర నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, కె. సత్యనారాయణ, రాజేష్, బాబు, గాడిపెల్లి మధు,వల్లాల వెంకట రమణ, గుంటి విద్యాసాగర్, జిల్లా ప్రదాన కార్యదర్శి తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంచందర్, దుర్గా ప్రసాద్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్,పివి మదన్ మోహన్, టిడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్, సంతోష్, సంగోజు రవి, రంగనాథ్ పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి మంత్రి ఎర్రబెల్లి అభినందనలు

ఇటీవల ఎన్నికై అభినందన సన్మానాన్ని అందుకుంటున్న వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందనలు తెలిపారు. వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉన్న మంత్రి, ముందుగానే అక్కడకు వెళ్ళి, కార్యవర్గాన్ని కలిసి అభినందనలు తెలిపారు. తన వంతుగా ప్రెస్ క్లబ్ కు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తొద్దు

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి/వరంగల్

రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో మద్దతు ధర పై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయం నుంచి పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, పౌర సరఫరాల కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని తెలిపారు. మే 23 నాటికి గత సంవత్సరంలో 4.5 లక్షల రైతుల నుంచి 28 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం ఇప్పటి వరకు 6.4 లక్షల రైతుల నుంచి 38 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని అన్నారు. గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం 20 శాతం తేమతో రైతులు నష్టపోవద్దని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని, దీనివల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుతుందని, దీనినివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోడౌన్లో భద్రపరచాలని, జిల్లాలో ఇంటర్మీడియట్ గోడౌన్ లో గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్ అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు 30వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన 2 ఇంటర్మీడియట్ గోడౌన్లను గుర్తించామని అన్నారు. ధాన్యం సరఫరా వెంటనే ప్రారంభించి జిల్లాలో నిర్దేశించిన 80 ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు మహారాష్ట్ర బార్డర్ సిరోంచ ఉందని, పోలీసు అధికారులతో చర్చించి అక్కడ నుంచి తడిసిన ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని, ఇతర రాష్ట్రాల నుంచి తడిసిన ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, సివిల్ సప్లై డీఎం రాఘవేందర్, డిసిఎస్ఓ వాజీద్ అలీ, వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ శ్రీ వాత్స తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ విజయం ఖాయం

సమ్మన్న నాయకత్వంలో కలిసి పని చేస్తాం ...విజయం సాధిస్తాం

టీబీజీకేఎస్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, చక్రపాణి

నవతెలంగాణ- కోల్ బెల్ట్:



రానున్న సింగరేణి ఎన్నికలలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) విజయం సాధించడం ఖాయమని టీబీజీకేఎస్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, గడప చక్రపాణిలు సంయుక్తంగా తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం వారు మీడియా కు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ కొక్కుల తిరుపతి మరణంతో ఖాళీ అయిన వైస్ ప్రెసిడెంట్ పదవి దళితులకు అప్పగించాలని ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటం చేశామని కానీ స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ అధ్యక్షులు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యలు అందరినీ ఒప్పించి బడితల సమ్మయ్యకు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పదవి అప్పగించడం జరిగిందన్నారు. రానున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికలకు సమ్మన్న సారథ్యంలో అధిష్టానం నిర్ణయం మేరకు కలిసి పని చేస్తామని, విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కష్టపడే వారిని అగ్రనాయకత్వం గుర్తించి తగు గుర్తింపు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా తమకు సహకరించిన ఎస్సీ, ఎస్టి వెల్ఫేర్ ఉద్యోగుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు, ఉపాధ్యక్షులు బందెల చంద్రరావు, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు మోహన్, హేమ నాయక్, లక్ష్మణ్, శీను, వెంకటస్వామి, రవి, రమేష్, మాతంగి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేస్తాం





కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

ఘనంగా ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ- ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం పైడాకుల అశోక్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలతో గజమాలతో సత్కరించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేద్దామని, కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో కుటుంబ పాలన కొనసాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. ఎన్నికల దగ్గర పడుతుండటంతో ముఖ్య మంత్రి కేసీఆర్‌కు ఇప్పుడు గహలక్ష్మి పథకం,పోడు భూములకు పట్టాలు గుర్తుకు వచ్చాయని అన్నారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చని ముఖ్య మంత్రిని ఎవరు నమ్మే పరిస్థితులో లేవని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు ఊపిరి ఆడడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతు పండించిన ప్రతి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, పోడు భూములకు పట్టాలు ఇస్తామని, నిరుద్యోగ భతి రూ. 3016 ఇచ్చి ఖాళీగా ఉన్న 2లక్షల పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయిలు ఇస్తామని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ తో పాటు బ్లాక్,మండల అధ్యక్షులు,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా మండల గ్రామ అధ్యక్షులు ఎంపీపీ లు జెడ్పీటీసీ లు సర్పంచులు, ఎంపీటీసీ లు,సహకార సంఘం చైర్మన్ లు వైస్ చైర్మన్ లు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జిల్లాలో రైతులు పండించిన పంటను ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైస్ మిల్లర్లకు అలాట్ చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి మంత్రి గంగుల కమలాకర్, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులతో సమీక్షించి మాట్లాడారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో దాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద స్థల సమస్య ఉంటే ప్రత్యామ్నాయ స్థలాల ఎంపిక చేపట్టాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై రాములు పాల్గొన్నారు.



ప్రణాళికాబద్దంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



జిల్లాలో రైతులు పండించిన పంటను ప్రణాళికాబద్దంగా ధాన్య కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని తప్పని సరిగా దింకుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ సచివాలయం నుండి మంత్రి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు అప్పని సరిగా పంపాలని, రైస్ మిల్లులో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతి రోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, జిల్లాలో ఇప్పటి రకు లక్షా 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్య కొనుగోలు చేశామని, ఇంకా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రామిరెడ్డి, సహకార శాఖ అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రోహిణి కార్తె ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

రోహిణి కార్తె గురువారం నుంచే ప్రారంభం కానుంది. వామ్మో రోహిణి కార్తెలో ఎండలకు రోకండ్లు పగిలే ఎండలు ఉంటాయనే నానుడి ప్రజల్లో మెదలాడుతూ ఉంటుంది. నిజమే మరి ఈ నాలుగు నెలల ఎండాకాలంలో ఎండలు తోలి రోజులలో కొద్ది కొద్దికగా ఉంటూ ఉగాది నుండి తాపం పెరుగుతుంది. దిన దిన ప్రవర్ధనమానంగా సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడు.మాములుగా ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణిలో ఎండలు దద్దరిల్లుతాయి. ఈ సంవత్సరం రోహిణి కార్తె మే 25 న ప్రారంభమై జూన్ 8 వరకు రోహిణి కార్తె ఉంటుంది. రోహిణి కార్తె ఫలితంగా ఈ పక్షం రోజులు అధిక వేడి గాలులు, ఎండ తీవ్రతలు, అగ్ని ప్రమాదాలు, ఉక్కపోతలు ఉంటాయి. ఎండ తీవ్రతకు శరీరం అలసిపోతుంది. కావునా ఆరోగ్య రీత్య తగు శ్రద్దలు తీసుకోవాలి. ఎక్కువ మట్టికుండ నీళ్ళు త్రాగడం, మజ్జిగా, పండ్ల రసాలు, కొబ్బరినీళ్ళు, నిమ్మరసం, రాగి జావ, ఫలుదా లాంటివి ఎక్కువగా త్రాగడం వలన ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.



మసాలాకు సంబంధించిన ఆహార పదార్థాలు, వేపుళ్ళు, పచ్చళ్ళు, ఎక్కువ ఆయిల్ ఫుడ్ కలిగిన ఆహార పదార్థాలు తినకూడదు. నీళ్ళ సౌకర్యం ఉన్నవారు తప్పకుండా రెండు పూటల స్నానం చేయాలి. అన్నిరకాల వయస్సు వారు ఎక్కువ కాటన్ దుస్తులు వాడాలి. తెల్లని రంగు కల్గినవి, తేలిక రంగులు గల కాటన్ బట్టలు ధరిస్తే ఉష్ణ తాపం నుండి ఉపశమనం లభిస్తుంది. శారీరక తాపం తగ్గుతుంది. చిన్నపిల్లలకు ఉండే ఇంటి ఉష్ణోగ్రత తీవ్రతను బట్టి తడి గుడ్డతో తుడిచి బట్టలు మార్చాలి. ఎవరైనా సరే ముదురు రంగు దుస్తులు వేయకపోవడం ఉత్తమం. ముఖ్యంగా సాటి జీవులైన పశు, పక్ష్యాదులకు తాగడానికి మీరు నివసించే చోట వాటికి నీళ్ళను ఏర్పాటు చేయాలి. బాటసారులు ఎవరైనా సరే వాళ్ళు అడగక పోయిన వాళ్ళ దాహాన్ని తీర్చేందుకు వారికి త్రాగడానికి చల్లటి నిల్వువ్వాలి.



పెండింగ్ పనులు పూర్తి చేయాలి

బస్తిబాటలో ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. బస్తి బాటలో భాగంగా బుధవారం భూపాలపల్లి పట్టణంలోని 23 వ వార్డు రాజీవ్ నగర్, 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో విస్తతంగా పర్యటించారు ఈ సందర్భంగా కాలనీవాసులను పలకరిస్తూ సమస్యలను ఆరా తీశారు. ప్రతి ఇంటికి వెల్లి అక్క చెల్లె అంటూ ఆత్మీయంగా పలకరిస్తూ నీళ్లు వస్తున్నాయా రోడ్లు బాగున్నాయా,మురికి కాలువలు ప్రతిరోజు శుభ్రం చేస్తున్నారా, చెత్తాచెదారం అంతా సిబ్బంది ఎప్పటికప్పుడు తీస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. 90 శాతం సౌకర్యాలు మెరుగుపడ్డాయని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పను లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పలు కాలనీల్లో సైడ్ డ్రైన్, లింక్ రోడ్డులు అవసరం ఉన్నాయని తెలుపగ వెంటనే నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం మున్సిపాలిటీ సిబ్బంది వార్డులను శుభ్రంగా ఉంచుకునేల కౌన్సిలర్లు పని చేయాలని కోరారు. మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 30 కోట్లు మంజూరు చేసిన తరుణంలో మున్సిపాలిటీ వార్డులలో కావలసిన అభివద్ధి పనులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధులు మంజూరు చేసి పెండింగ్ పనులను వేగవంతం చేస్తామన్నారు. అదేవిధంగా వారం రోజుల్లో మరో 20 కోట్ల నిధులు మంజూరు కానునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ బుర్ర రమేష్, వార్డు కౌన్సి లర్లు మేకల రజిత మల్లేష్, సజనపు స్వామి, మున్సీపల్ కమిషనర్ అనిల్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి , పార్టీ నాయకులు పైడిపల్లి రమేష్ కరీం చిరంజీవి, పట్టణ మహిళ అధ్యక్షురాలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాలాల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ - మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 33నాలాల్లో పూడికతీత పనులను వేగవంతంగా పూర్తిచేయాలని నగర మేయర్ గుండు సుధారాణి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. వరంగల్ తూర్పు లోని బొంది వాగు సాఖరాశి కుంట, 12 మోరీల జంక్షన్ హంటర్ రోడ్డులోనీ మురుగు కాలువల పూడిక తీత పనులను మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ఉండేందుకు మందస్తు చర్యల్లో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరంలోని 33 ప్రధాన మురుగునీటి కాలువలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను గ్యాంగ్ మాన్ వర్క్‌తో యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని అన్నారు. గతంలో వరదలు సష్టించిన బీభత్సవాన్ని దష్టిలో పెట్టుకొని నగరంలోని లోతట్టు ప్రాంతాలు ముప్పుకు గురికాకుండా ఉండేవిధంగా మునిసిపల్ సిబ్బందితో పూడికతీత పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. ప్రధాన మురికి కాలువలతో పాటు అండర్ డ్రైనేజ్ సిస్టంకు అనుసంధానం చేస్తూ వర్షపు నీరు సరళంగా వెళ్లేలా చర్యలు చేపట్టుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కష్ణారావు, ఈఈ శ్రీనివాసరావు, డిఈలు నరేందర్, రవికుమార్, ఏఈ మొజమ్మల్, తదితరులు పాల్గొన్నారు.



దుకాణ సముదాయ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయం పరిధిలో నూతన దుకాణ సముదాయాలు నిర్మించేందుకు స్థానిక సర్పంచ్ గొనె పద్మ శ్రీనివాసరావు, రైతుబదు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాస్ రావు, ఎంపీటిసి అవిర్నేని ప్రకాష్ రావు బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగన్నపేట శ్రీదర్, మేకల రాజయ్య,గడ్డం కొమురయ్య, వేల్పుల రవి,కోట లింగయ్య, మానేపల్లి లక్ష్మయ్య,బొమ్మకంటీ మధు, ఆవిరినేని పురుషోత్తం రావు, పంచాయితీ కార్యదర్శి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు వేదికలను డిప్యూటీ జెడ్పీ సీఈఓ సందర్శన



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవం నిర్వహించేందుకు బుధవారం మహదేవ్ పూర్ మండలంలోని సూరారం, కాళేశ్వరం, మహాదేవపూర్ గ్రామ పంచాయతీలలో నిర్మించిన రైతు వేదికలను మహాదేవపూర్ మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ జెడీప సీఈఓ రఘువరన్ సందర్శించారు. రైతువేదికలలో రైతు ఉత్సవాలు నిర్వహించేందుకు అవసరమున్న వసతులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, అగ్రికల్చర్ అధికారి ప్రభావతి, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, సూరారం ఏఈఓ అర్చన ఉన్నారు

జూన్ చివరిలోగా మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పన పనుల్లో వేగం పెంచి జూన్ చివరి లోగా పూర్తి చేసి నిర్వాసితులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధింత అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని కాపురం, తాడిచర్ల గ్రామాల్లోని జెన్కో, డిస్కం భూనిర్వాసితులకు కేటాయించిన ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ఆర్ అండ్ఆర్ కాలనీలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పన కోసం నిధులు మంజూరు చేసిందని, కాలనీలో అవసరమైన సిసి రోడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ కల్పన పనులు జూన్ చివరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుండి త్వరలోనే పరిహారం నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న నీటి ట్యాంకు ద్వారా తాగునీటి పైప్ లైన్లు టెస్టింగ్ జరిపి కాలనీలో చివరి ఇంటి వరకు నీరు సమృద్ధిగా, లీకేజీలు లేకుండా సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలో ఉన్న అన్ని వర్గాల వారికి ప్రార్థన స్థలాలు ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరంలోని టౌన్ షిప్ ప్రమాణాలు మేరకు ఆర్ అండ్ ఆర్ కాలనీలో అంగన్వాడీ సెంటర్ ,ప్రాథమిక పాఠశాల, పీహెచ్‌సీ సబ్ సెంటర్ మొదలగు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. లబ్దిదారులకు ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయ పనులు పూర్తి కాగా సందర్శించి త్వరలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తీగల వాగు ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, తహశీల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి, అవినాష్, ఎం.పి.డి.ఓ. నరసింహమూర్తి, ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, కంపెనీ ప్రతినిధి మల్లేష్, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ అధికారులు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



మల్లూరువాగు ప్రాజెక్టు రిపేర్లకు ఎస్టిమేషన్


డ్యామ్ సేఫ్టీ ఎస్ఈ శ్రీనివాస్ సందర్శన

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు వాగు మధ్యతరహా ప్రాజెక్టును డాం సేఫ్టీ ఎస్ఈ శ్రీనివాస్ బంధం బుధవారం సందర్శించి శిథిలావస్థలో ఉన్న అలుగు మత్తడి ప్రాంతాలను సందర్శించారు. వచ్చే వర్షాకాలంలో ప్రాజెక్టు ఎఫ్టీఎల్ పూర్తి స్థాయిలో నిండి మత్తడి పడే అవకాశాలున్నందున ప్రాజెక్టు హెడ్ వర్క్స్ ప్రాంతాలను సందర్శించి పరిశీలించి వాటి రిపేరుకు ఎస్టీమేషన్లు తయారు చేసి సాంక్షన్ కొరకు పంపించాలని ఏటూరునాగారం డివిజన్ ఇరిగేషన్ ఈఈ జగదీశ్, మంగపేట మండల డీఈ ఆర్‌రవికుమార్‌లను ఆదేశించారు. ప్రాజెక్టు అలుగు, మత్తడి ప్రాంతాలు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున రిపేరు ఎస్టమేషన్లు త్వరతగతిన ప్రిపేర్ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మంగపేట మండల ఏఈ వలీమ్ మొహమ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బుర్ర సునీత



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బుర్ర సునీత అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ కుస్తీ పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచ యం చేసుకొని ప్రారంభించారు. కుస్తీ పోటీలు ఏర్పాటు చేయడం అభినం దనీయమని కొనియాడారు. క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాం క్షించారు. జిల్లాల మొత్తం 8 మంది పోటీలలో పాల్గొనగా నలుగురు రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కుస్తీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ పటేల్, కార్యవర్గ సభ్యులు రాజేందర్, సతీష్, ప్రసాద్, జయపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఇంటింటా గ్రామ గ్రామాన కరపత్రాలతో, వాల్ పోస్టర్లతో ప్రచార నిర్వహిస్తున్నపటికి విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అడప సంతోష్ డిమాండ్ చేశారు. బుధవారం మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గ్రామ కమిటీ సమావేశం జరిగిగింది. ఈ సందర్భంగా అడప సంతోష్ హాజరై మాట్లాడారు. ఈ నెల 26, 27 వ తేదీల్లో మహాదేవపూర్ మండలం లో జిల్లా స్థాయి విద్య వైజ్ఞా నిక శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఒక దిక్కు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు ఫీజులు దోపిడిని అరికట్టే విదంగా వేసిన క్యాబినెట్ కమిటీ కూడా ఎలాంటి ఉలుకు పలుకు లేదన్నారు. పది రోజుల్లో విద్య సంస్థలు ప్రారంభం కాబోతున్న తరుణంలో దున్నపోతు మీద వాన పడుతున్నట్టు వ్యవహరి స్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల దోపిడీని అరికట్టే విధంగా ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఉపాధ్యాయులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.లేదంటే పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ మాట్లాడారు. నిబంధనలు బేఖాతర్ చేస్తూ ఇంటింటి క్యాంపెయిన్ చేపడుతున్న ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల కార్యదర్శి ఉప్పల సాయికుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

లక్ష రూపాయల విరాళం అందజేసిన ఎమ్మెల్యే గండ్ర దంపతులు





నవతెలంగాణ-రేగొండ

మండలంలోని లింగాల గ్రామంలో రెండు రోజులుగా బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలకు అభిషేకం చేసి అనంతరం హెూమం చేశారు. గ్రామంలో బంధుమిత్రులు రావడంతో ప్రతి కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆయన సతీమణి భూపాలపల్లి బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బొడ్రాయి కార్యక్రమానికి గ్రామస్తులకు రూ.లక్ష 116 విరాళంగా అందజేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే గండ్ర దంపతులకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడుతుందని అన్నారు. అందరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు

లింగాల గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి గ్రామ దేవతల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రముఖులు సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మొదటి శాసనసభాపతి, మాజీ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు, ఆర్ఎస్ఆర్ సేవాదళ్ సంస్థ చైర్మన్ రామ్ నర్సింహారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మా రావు, బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు సాంబారి సాయి కుమార్ లు వేరువేరుగా హాజరై పూజలు చేశారు. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడిశెటి విజయ మహేందర్, ఎంపీటీసీ కేసిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ పున్నం లక్ష్మి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, సర్పంచులు నడిపెల్లి శ్రీనివాసరావు, కుసుంబా రంజిత్, నాయకులు మైస బిక్షపతి, పూన్నం రవి, రజినీకాంత్ ప్రశాంత రావు, జున్ను సురేష్, ఉప సర్పంచ్ కోసరి నరేందర్, బొడ్రాయి ప్రతిష్టాపన కమిటీ సభ్యులు సామల సంతోష్, వాడికారి కిషన్ రావు, ఆకుల ఐలయ్య, మొర్రి సురేష్, పిట్టల సతీష్ తది తరులు పాల్గొన్నారు.




నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గ అభివద్ధి నా లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని మైలారం, సీతారాంపురం కొండాపూర్ గ్రామాలలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మింస్తున్న హెల్త్ సబ్ సెంటర్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సబ్ సెంటర్ లు లేని చోట్ల అద్దె గృహాల్లో వైద్య వృత్తి కొనసాగిస్తున్న తరుణంలో పక్క భవనాలను నిర్మించాలని నిర్ణయించారని తెలిపారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక దృష్టితో భూపాలపల్లి జిల్లాకు ప్రత్యేకంగా మంజూరు చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మూడు సెంటర్లకు గాను రూ.60 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో గ్రామాలలో ఉన్న ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల పనితీరు చాలా గొప్పదని కొనియాడారు. సబ్ సెంటర్‌లను నిర్ణీత సమయంలో అన్ని హంగులతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నల్లాని అరుణ తిరుపతిరావు. రామంచ భద్రయ్య, మామిడి రవి, ఎంపీటీసీలు మంద అశోక్ రెడ్డి. బి బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ ఉదయాకర్ నాయకులు సాంబయ్య. వైనాల వెంకటేష్, గాజర్ల చింటూ, నాయకులు పాల్గొన్నారు.



అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

జెడ్పి చైర్మన్ పుట్ట మధు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధుకర్ అన్నారు.మండలంలోని వళ్లెంకుంట గ్రామానికి చెందిన గౌస్ మూహిద్ పాషా బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త బుధవారం అనారోగ్యంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పి చైర్మన్ మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మత దేహానికి ఘనంగా నివాళులర్పించి,సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సిద్ది లింగమూర్తి, కొండంపేట సర్పంచ్ కుమారస్వామి, కొప్సన్ సభ్యుడు ఆయూబ్ ఖాన్, రాఘవ రెడ్డి,తాజొద్దీన్, వంథకాని చంద్రకళ,నాగేశ్వర్ రావు, కత్తెర సాల పాల్గొన్నారు.రైతులకు ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి.



సీపీఐ ప్రజాగర్జనను విజయవంతం చేయాలి

జిల్లా కార్యదర్శి కోరిమి రాజుకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

సిపిఐ ప్రజాగర్జనను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో సిపిఐ ప్రజా గర్జన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ న కొత్తగూడెం లో లక్ష మందితో ప్రజా గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ డి రాజా, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కోరారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి అమ్ముతున్నారని, దేశంలో విద్యారంగ వ్యవస్థ పూర్తిగా పడిపోయిందని, మతోన్మాదాన్ని పెంచి పోషించడం తప్ప బిజెపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జన బహిరంగ సభను ప్రజలు మేధావులు యువకులు కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, క్యా తరాజ్ సతీష్, తిరుపతి, భీమనాధుని సత్యనారాయణ, సాబీర్, పీక రవి కాంత్, రమేష్, ఆరబైన.వెంకటేష్, రాసపల్లి భద్రయ్య, పుప్పాల వనిత, పొన్నగంటి లావణ్య, మామిళ్ళ సంధ్య, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



సాగుకు అనువుగా దేవుని మాన్యం భూమి

సంవత్సర కాలానికి టెండర్ :చైర్మెరన్ లింగంపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వర దేవుని మాన్యం భూముని సాగుకు అనువుగా మలచి బుధవారం టెండర్ ప్రక్రియ పూర్తి చేశామని ఛైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఈవో మహేష్ తెలిపారు. దశాబ్దాల కాలంగా నిరూపయోగంలో ఉన్న 6 ఎకరాల భూమిని వ్యవసాయానికి అనువుగా చేసి ఆదాయ వనరులు పెంచామని అన్నారు. ఈ క్రమంలో భూమికి సంవత్సర కాలానికి టెండర్ నిర్వహించామని, తద్వారా దేవాలయానికి లక్షా ఎనభై వేల రూపాయలకు ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. అంబట్పల్లి గ్రామానికి చెందిన నారం రాంబాబు టెండర్ దక్కించుకున్నారని, సూరారం గ్రామానికి చెందిన మురుకుల సమ్మయ్యకిరాణా షాపు నెలకు రూ.6000 చొప్పున పట్టించుకున్నారని అన్నారు. దేవాలయానికి ఆదాయం వచ్చే మరిన్ని కార్యక్రమాలపై దృష్టి సాధించి ముందుకెళ్తామని అన్నారు. ఈ టెండర్ ప్రక్రియలో ఎంపీటీసీ మమతా నాగరాజు, ధర్మకర్తలు కలికోట దేవేందర్, కడప సమ్మయ్య, రాజయ్య, రామ్ రెడ్డి, కుంభం పద్మ, శ్యాంసుందర్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి ఆచూకి లభ్యం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నర్సాపురం బోరు శివారు గోదావరి మూల మలుపు గౌరారం వాగులో మంగళవారం కనిపించిన గుర్తు తెలియని శవం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఇందిరా కాలనీకి చెందిన కారం నరేష్ గా గుర్తించినట్లు ఎస్సై తాహర్ బాబా ఒక ప్రకటనలో తెలిపారు. నరేష్ తాగుడుకు అలవాటు పడి గ్రామంలో అందరితో గొడవలు పడే వాడని అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్ ల్ రౌడీషీట్ నమోదైనట్లు తెలిపారు. తాగుడుకు బానిసైన నరేష్ బార్యను హింసించేవాడని దానితో ఆమె 3 సంవత్సరాలుగా దూరంగా బ్రతుకుతున్నట్లు తెలిపారు. తండ్రి సైతం తూర్పుగోదావరి జిల్లాలో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తు న్నాడని కుటుంబ సభ్యులు దూరమై బతుకుపై విరక్తి చెంది నర్సాపురం బోరు ప్రాంతంలోని గౌరారంవాగులో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి కారం దారయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు మండల జట్టు ఎంపిక

ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీఎం కప్ జిల్లా స్థాయి ఆటల పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి గోవిందరావుపేట మండల జట్టు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ములుగు జిల్లా సీఎం కప్ వాలీబాల్ క్రీడాంశంలో మండల జట్టు అద్భుతంగా ఆటలు ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థా యి సీఎం కప్ వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైందని ఇది మండలానికి గర్వకారణమని అన్నారు. మంగళవారం కబడ్డీ క్రీడాంశం లోనూ బుధవారం వాలీబాల్ క్రీడా లోను జట్టు అద్భుతంగా రాణించి మండల ప్రతిష్టను రాష్ట్రస్థా యిలో ఇనుమడింపజేశారని కొనియాడారు. గ్రామీణ యువత క్రీడాంశాలలో సద్వినియోగం చేసుకొని గ్రామానికి మండలానికి జిల్లాకు మంచి పేరు తెచ్చిపెట్టారని అన్నారు. చీఫ్ మినిస్టర్ కప్ 2023 రాష్ట్రస్థాయిలో కూడా మన మండల జట్టు ప్రథమ స్థానంలో నిలిచి కప్పు తీసుకురావాలని అన్నారు. క్రీడా కారులు కూడా తమను ఎంతగానో ప్రోత్సహించిన ఎంపీపీ శ్రీనివాసరెడ్డికి వ్యాయామ ఉపాధ్యాయులకు కోచులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు క్రీడా వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లాంగ్ జంప్‌లో చెల్పూర్‌కు ప్రథమ స్థానం



నవతెలంగాణ-గణపురం

సీఎం కప్పులో లాంగ్ జెంప్ చేసి జిల్లాలో మొదటి స్థానంలో గెలిచి మేమొంటో ప్రశంశ పత్రం ను జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర చేతుల మీదుగా చెల్పూర్ యువకుడు దేవరకొండ.అభిరామ్ మేమొంటో ప్రశంశ పత్రం అందుకున్నాడు జిల్లాలో మొదటి స్థానంలో గెలుపు పొందడమే కాక రాష్ట్రస్థాయికి సెలక్షన్ అయినందుకు సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్ లు అభినందించారు

సీఎం కప్ కబడ్డీలో చెల్పూర్‌కు ప్రథమ స్థానం



నవతెలంగాణ-గణపురం

సీఎం కప్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో చెల్పూర్ జట్టుకు ప్రథమ స్థానం దక్కింది. గ్రామ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు క్రీడాకారులను అభినందించారు. భూపాలపల్లి జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం క్రీడలు నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర చేతుల మీదుగా చెల్పూర్ జట్టు బహుమతి అందుకుంది. కబడ్డీ టీం రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను మాజీ ఎంపీటీసీ, దాసరి, రవీందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కనకరాజు, దుప్పటి, రంజిత్ అభినందించారు.



అన్ని గ్రామపంచాయతీలు పోటీ పడాలి

డిప్యూటీ జెడ్పీ సీఈవో రఘువరన్

నవతెలంగాణ-మహాదేవపూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా ఏటా ఇచ్చే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల్లో మహాదేవపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలు పోటీ పడాలని డిప్యూటీ జెడ్పీ సీఈవో రఘువరన్ అన్నారు. బుధవారం మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంపై వివిధ గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు సానిటేషన్ నిర్వహణ, డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ, హరితహారం కార్యక్రమం కింద చెట్లు నాటడం, వాటిని సంరక్షించడం, నర్సరీల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్,ఉపాధి హామీ ఎపిఓ రమేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమ్మాన్ పథకాన్ని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-మంగపేట


కేంద్ర ప్రభుత్వం నూతనంగా పోస్టాఫీసులో ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ పథకాన్ని మహిళలు, యువతులు, గృహిణిలు వినియోగించుకోని ప్రభు త్వం అందిస్తున్న 7.5 శాతాన్ని వృద్ధి పొందాలని ములుగు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామ్మూర్తి కోరారు. బుధవారం మండలంలోని కమలాపురం సబ్ పోస్టాఫీసులో విలేకర్లతో మాట్లాడుతూ మహిళలు, ఆడపిల్లలు ఆర్థికంగా నిల దొక్కుకోవడానికి కేంద్రం ప్రభుత్వం కొత్తగా మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ పథకమని అన్నారు. 18 ఏండ్లు నిండిన మహిళలు, ఆడపిల్లల పేరు మీద సంరక్షకులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చన్నారు. కనిష్టంగా వెయ్యి నుండి గరిష్టంగా 2 లక్షల వరకు ఖాతాలో జమ చెయ్యవచ్చన్నారు. మహిళా సేవింగ్ సమ్మాన్ సర్టిఫికేట్ పథకంలో చేరాలనుకునే పోస్టాఫీసు ఖాతాదారులు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, 3 ఫోటోలు తీసుకోని సమీప పోస్టాఫీసులో ఖాతా ప్రారంభించవచ్చన్నారు.

నర్సరీ పని ప్రదేశంను ఎంపీడీవో సందర్శన



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ నిధుల కింద ఏర్పాటు చేసిన నర్సరీ పని ప్రదేశంను ఎంపీడీవో రవీంద్రనాథ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీలో పెంచిన మొక్కల వివరాలను అడిగి తెలుసుకుని మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వన సేవకునకు పలు సూచనలు చేశారు. వారి వెంట మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ ,తదితరులు ఉన్నారు



జోరుగా పరిశుభ్రత, పారిశుధ్యం పనులు

మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో గ్రామ పరిశుభ్రత, పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యత నిస్తూ ఊరు-వాడ శుభ్రం చేసే పనులు జోరుగా కొనసాగుతున్నాయి. బుధవారం 18వ రోజు కొమురం భీం విగ్రహం నుండి ఐత రమేష్ రెడ్డి మూల మీదుగా కొక్కు సుధాకర్ ఇంటి వరకు, అల్లంకొండ రవి ఇంటి వరకు శుభ్రం చేయడం జరిగింది.స్వచ్ఛ మహాదేవపూర్ సాధించాలనే కలతో వ నిచే స్తున్నామని,ప్ర జలుగా సహకరిస్తే నూటికి నూరు శాతం పరిశుభమైన గ్రామం అవుతుందని సర్పంచ్ అన్నారు. ఇంట్లో చెత్త ఆరుబయట వేయకుండా,గ్రామ పంచాయతీ వాహనంలోనే వేయాలని ప్రజల్లో మార్పు రావాలని అన్నారు. పరిశుభ్రతలో మహిళల భాగస్వామ్యం ఉంటేనే ఆదర్శ గ్రామం సాధ్యమని అన్నారు. మహిళలు చైతన్యవంతులైతేనే ఊరు బాగుపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సమ్మయ్య,వార్డు సభ్యులు సిరంగి రవీందర్, కాలనీ వాసులు, పారిశుధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కమిషనర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూ తన కమిషనర్‌గా నియమితులైన రిజ్వాన్ బాషా షేక్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్‌ను సీపీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు పలు విషయాలపై చర్చించుకున్నారు.

వన ప్రేమికుడు సమ్మయ్యకు బయోడైవర్సిటీ అవార్డు



నవతెలంగాణ-నెక్కొండ

అంతర్జాతీయ జీవవైద్య దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోనీ బిర్లా మందిర్ సమీపంలోని భాస్కర ఆటోరియంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, మాజీ ఐఎఫ్ఎస్‌లు అంపయ్య రఘువీర్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లికి చెందిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్యకు తెలంగాణస్టేట్ బయోడివర్సిటీ బోర్డు జీవవైవిధ్య అవార్డు అందుకున్నారు. ప్రకతిలో కాలుష్య నివారణకు స్వచ్ఛమైన వాతావరణం కోసం మొక్కలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు సెక్రటరీ కాళీచరణ్ బయోడైవర్సిటీ జిల్లా కోఆర్డినేటర్ అన్నమనేని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ల సుందరీకరణకు చర్యలు : మేయర్



నవతెలంగాణ-వరంగల్

నగరంలో జంక్షన్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు నగర మేయర్ గుండుసుధారాణి, కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు. బుధవారం జీ డబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోమున్సిపల్ అధికారులు, విశిష్ట ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.నగరంలో జంక్షన్ల అభివద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. విశిష్టఏజెన్సీ ప్రతినిధులు జంక్షన్ అభివద్ధి నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండలో 15జంక్షన్ల విస్తరణ సుందరీకరణ చేయడం జరిగిందని, నగరంలో ఎనిమిది ప్రాంతాల్లో జంక్షన్లఅభివృద్ధి సుందరి కరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. మరోపది కొత్త జంక్షన్ల ఏర్పాటు చేయాలని నిర్ణయించిన మేరకు ఉపస్థితిలో ఉన్న స్థలంలోనే అత్యంత సుందరీకరంగా తీర్చిదిద్దే విధంగా జంక్షన్లను ఏర్పాటు చేయుటకుగాను పట్టణ ప్రణాళిక, ఇంజ నీరింగ్ అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో సర్వే చేసి అభివద్ధి చేయబోయే జంక్షన్ల చిత్రాలతో సహా ప్రతిపాదనలు సమర్పించాలని విశిష్ట ఏజెన్సీ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో ఎస్‌ఈ ప్రవీణ్ చంద్ర, సీపీ వెంకన్న, ఈఈలు శ్రీనివాస్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిపూర్ణంగా అమలు చేస్తేనే మార్పు

డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్



నవతెలంగాణ-నెక్కొండ

రాజ్యాంగాన్ని పరిపూర్ణంగా అమలు చేసినప్పుడే దళితుల బ్రతుకులు మారుతాయని రాజ్యాంగం ఎంత గొప్పదైన దాన్ని అమలు చేసే నాయకులు అగ్రవర్ణాల వారైనప్పుడు దళితులకు సరైన న్యాయం జరగడం లేదని డీహెచ్‌పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘీ ఎలేందర్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ భవనంలో కునుకుల సరిత అధ్యక్షతన నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేవలం ఓట్ల రాజకీయం కోసమే దళితులకు ఆశ చూపి ఓట్లు దండుకుంటున్నారే తప్ప ఏనాడు వారికి సంపూర్ణమైనటువంటి సంక్షేమపథకాలు అమలు చేయలేదన్నారు. దేశంలో కులాల మతాలపేరుతో దళితులపైన అనేక దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు చూసి చూడనట్టు ఉంటున్నాయని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మూడెకరాల భూమి అమలుకు నోచుకోలేదని దళిత బంధునైనా ఏకకాలంలో అందరికీ ఒకేసారి అమలు చేసినట్లయితే దళితులకు కొంత న్యాయం చేసినట్టు ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలు చేసి హక్కులను సాధించుకోవాలని ప్రజలను విస్మరించిన ప్రభుత్వాలు ఏవైనా కలగర్భంలో కలిసిపోయాయని చరిత్ర ఆనవాళ్లను చూసి నేర్చుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను త్వరలో ప్రజలు గద్దె దించే కాలం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో మైదం యాకయ్య కనుకుల దేవపాల, ముడుసు నరసింహస్వామి, బక్కి నరసయ్య, మనుబోతుల ఉప్పలయ్య, బాగాతి బిక్షపతి, గోనె కళ్యాణి, ముడుసు లక్ష్మి, జమాండ్ల భూలక్ష్మి, ముడుసు పద్మ, మల్లెపాక కవిత, వసంత, మగపోతుల సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌కు 52 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

నవతెలంగాణ-మట్టెవాడ

ఉత్తర తెలంగాణలో రెండో రాజధానిగా వెలుగొందుతున్న వరంగల్ లోని కేఎంసీ, ఎంజీఎం, సీకేఎం ఆస్పత్రులకుకొత్తగా 52 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖమంత్రి హరీశ్‌రావులకు తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కతజ్ఞతలు తెలిపారు. బుధవారం రాత్రి ఏఎస్ఎం కళాశాల ఎదురుగా ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

నా జీవితం ప్రజాసేవకే అంకితం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

అనునిత్యం ప్రజలతో ఉంటేనే ఆత్మ సంతప్తి దొరుకుతుందని.. నా జీవితం ప్రజాసేవకే అంకితమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభివర్ణించారు. బుధవారం మండలంలోని ఊకల్, గట్టికల్, కొండాపురం, జగన్నాథపల్లి, పనీష్ తండా, బాలాజీ తండా, దుబ్బతండాల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఊకల్ శివారులో ఏర్పాటు చేయగా మంత్రి ఎర్రబెల్లి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజలతో ఫోటోలు దిగారు, తదుపరి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో ముచ్చటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా నావెంటే ఉంటున్న రాయపర్తి మండల ప్రజలకు రుణపడి ఉన్నా అని వారి కష్టసుఖాల్లో అండగా ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు నాకు కుటుంబసభ్యుడే అని నన్ను నిలదీసి పని చేయించుకునే హక్కు ఉందన్నారు. నాకు రాజకీయం ముఖ్యంకాదని ప్రజల బాగోగులే ముఖ్యమన్నారు. మహిళలకు పెద్దఅన్నగా, తల్లులకు కొడుకుగా నన్ను చూసుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. నేను సైతం ప్రతిఒక కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటానని స్పష్టంచేశారు. ప్రతి ఒక్కకార్యకర్తను ఎల్లవేళలా కాపాడుకుంటా అని హామీ ఇచ్చారు. బీటీరోడ్డుతో కూడిన రవాణా సౌకర్యం ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందిందని అర్థం అన్నారు.

గతంలో అంబులెన్సులు గ్రామాలకు వెళ్లాలన్న ఇబ్బంది ఉండేదని కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని తెలిపారు. మండలంలో గ్రామాలను అనుసంధానం చేస్తూ పూర్తిస్థాయిలో బీటీ రోడ్లు నిర్మించినట్లు వివరించారు. వ్యవసాయసాగునీటికి తిప్పలుపడేకాలం చెల్లిపోయిందన్నారు. 365 రోజులు ఎస్సారెస్పీ కెనాల్‌కాల్వల ద్వారా చెరువులోకి నీళ్ల వస్తున్నాయని చెప్పారు. దాంతో భూముల రేట్లు విపరీతంగా పెరిగాయని ప్రతిఒక్క రైతన్న ఆనందంగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసీఆర్ పాలన చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉందన్నారు. కేసీఆర్ సహకారంతోనే నియోజకవర్గం ప్రగతిపథంలోదూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ గాంధీనాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటీసి రంగు కుమార్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు హరినాథ్, భద్రునాయక్, శ్రీలత శ్రీనివాస్, వనజనారాయణ, కోదాటి దయాకర్‌రావు, కమలమ్మ వెంకన్న, ఎంపీటీసీ రాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, బీసీ సెల్‌మండల అధ్యక్షుడు చెవ్వకాశీ, చిన్నాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు అండగా మంత్రి ఎర్రబెల్లి



మండలంలోని ఊకల్ శివారులో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మహబూబాద్ జిల్లా తొర్రూరు పట్టణం, అమ్మపురం గ్రామాల నుండి క్యాటరింగ్ బాయ్స్‌టాటా ఏసీ వాహనంలో సభస్థలికి వెళుతుండగా ఊకల్ సమీపంలో వాహనం అదుపుతప్పి పల్టీకొట్టగా ముగ్గురికి తీవ్ర గాయాలు, 20 మందికి స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి ఘటన స్థలానికివెళ్లి వారిని హుటాహుటిన తొర్రూర్‌లోని ప్రైవేట్‌ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఆస్పత్రిఖర్చులు పూర్తిగాభరిస్తానని తెలిపారు. పనినిమిత్తం సభకు వచ్చేవారికి ప్రమాదం జరగడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి నేనున్నానని హామీ ఇచ్చారు.

అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి

ప్రభుత్వచీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

గతంలో పాలించిన ప్రభుత్వాలకన్నా ప్రస్తుతం సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి రాబోయే ఎన్నికలలో మరోసారి ఆశీర్వదించి తెలంగాణ ప్రభుత్వాన్ని సమర్థించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో బుధవారం వాకర్స్ ఇంటర్నేషనల్, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివద్ధి చెందిందని, దానిని ప్రజలు గుర్తించి రాబోయేఎన్నికల్లో మరొకసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరారు. పబ్లిక్ గార్డెన్‌లోని పలు సమస్యల పట్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చల్లా లింగారెడ్డి, అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ కమిటీ అభ్యర్థన మేరకు త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం నూతన కమిటీని పూల దండలు, శాలువాలతో ఘ నంగా సత్కరించారు. దాస్యం అభినవ్‌భాస్కర్ మాట్లాడుతూ గార్డెన్ లోని సమస్యల పట్ల అసోసియేషన్ వారు తమకు తెలియపరిస్తే పరిష్కరించేందుకు కషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు తడక కుమారస్వామి, సారంగపాణి, ఎల్లగౌడ్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, భారతి, గిరిజ, అన్నపూర్ణ, మాజీ అధ్యక్షులు జాన్ మొహమ్మద్, దేవానంద్, కమిటీ సభ్యులు విజయ్ కుమార్, కుమారస్వామి, గాంధీ, చంద్రమౌళి, జ్యోతి, రవికుమార్, సురేష్, రవి, వీణ, విజయ్, హరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపులార్ సెంటర్‌కి దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 12వ డివిజన్ డాక్టర్స్ కాలనీలో చేపట్టిన ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌కు బుధవారం సేవా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దుస్తులు అందజేశారు. ఈసందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ మాట్లాడుతూ స్వేచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా పాత బుక్స్, క్లాత్, ఓల్డ్‌షూస్, ఎలక్ట్రానిక్ పరికరాలు సేకరించి అవసరం ఉన్నవారికి ఉచితంగా అందజేయడం గొప్ప విషయం అన్నారు. తమ వంతు బాధ్యతగా దుస్తులు సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సేవా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్, అధ్యక్షుడు భవనం వాసుదేవ రెడ్డి, కోశాధికారి జన్ను ప్రదీప్, సభ్యులు సుగుణాకర్, బాబురాజ్, సందీప్, మున్సిపల్ సిబ్బంది స్వామి, సాంబయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ హామీని వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోని రెడ్లకు ప్రత్యేక కార్పొరేషన్ కేటాయిస్తామన్న హామీని, ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గోపు జయపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం రెడ్డి సంక్షేమసంఘం మండల అధ్యక్షులు డిటి రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా జైపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, వెయ్యి కోట్ల నిధులు కేటాయించి, రెడ్ల సామాజిక ఎదుగుదలకు సహకరించాలని కోరారు. పేద రెడ్ల విద్యార్థులకు ఆర్థికంగా ఎదగడానికి ప్రత్యేకనిధి ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మడికొండలో రెడ్డి కన్వెన్షన్ హాల్లో జూన్ 1న నిర్వహిస్తున్న రెడ్డి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా పరిధిలోని రెడ్డి కులస్తులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆత్మీయ సమ్మేళన విజయవంతంచేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ రెడ్డి, గొంగిడి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎన్‌రెడ్డి హంసా రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బండ జయపాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాలతిరుపతి రెడ్డి, కిషన్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రపంచరెడ్డి పాల్గొన్నారు.

వామపక్ష బహుజనులు ఐక్యం కావాలి

ఎంసీపీఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




నవతెలంగాణ-మట్టెవాడ

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధంలేని, పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన అనేకబూర్జువాపార్టీలు తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వస్తుంటే, ప్రజల కోసం అనేక త్యాగాలు చేసి ప్రాణాలు అర్పించిన కమ్యూనిస్టు పార్టీలు రోజురోజుకు క్షీణించేపరిస్థితికి రావడం కమ్యూనిస్టుల తప్పిదమని ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసీపీఐ (యు) వరంగల్ నగర కమిటి సమావేశం కామ్రేడ్ ఐతం నాగేష్ అధ్యక్షతన స్థానిక అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజలకు ద్రోహం చేసిన బూర్జువా దోపిడీ పాలక వర్గ పార్టీలతో ఒకటి, రెండుసీట్ల కోసం, పొత్తుల కోసం వెంపర్లాడటంతో కమ్యూనిస్టు ఉద్యమం అంటే బూర్జువాల కొమ్ముకాసే ఉద్యమంగా దిగజారిపోయిందని ఈ విధానానికి ముగింపుపలికి సరైన గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టు వామపక్ష బహుజన శక్తులు ఒక ఫ్రంట్‌గా ఏర్పడి సెక్యులర్ ప్రజాస్వామిక శక్తులనుకలుపుకుని శాసనసభ, పార్లమెంటు అన్ని స్థానాల్లో పోటీ చేయాలని ఇది ఎన్నికల కోసమేకాకుండా ఎన్నికల అనంతరం ప్రజా సమస్యలపై పోరాడుటకు పోరాట వేదికగా ఈ సంఘటన పని చేయాలన్నారు. ఆ దశలో ఎంసీపీఐ(యూ) కృషి చేస్తుందని దీనికి సీపీఐ, సీపీఎంపార్టీలు, అన్ని బహుజన వామపక్ష శక్తులు కలిసి రావాలని పిలుపునిచ్చారు నూతన ఆర్థిక విధానాలు, నూతన పారిశ్రామిక విధానాలు, కార్పొరేట్ సంపన్న వర్గాల ప్రయో జనంకోసం పనిచేసే పార్టీలకు వ్యతిరేకంగా నిఖార్సయిన లక్ష్యంతో పని చేయాలని ఆ విధంగా ప్రజల్లో విశ్వాసం కగిలిగించటం ద్వారా ప్రజాప్రత్యామ్నా యంను నిర్మించటం ద్వారా ఈ దేశ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని ఆ వైపు సరైన నిర్మాణం, నిర్ణయాలు చేయడానికి ఎంసీపీఐ(యు) రాష్ట్రప్లీనరీ సమావేశాలు జూన్4,5,6 తేదీల్లో నర్సంపేట వాసవి కల్యాణ మండపంలో జరుగుతున్న సందర్భంగా జూ న్ 4న సాయంత్రం 4 గంటలకు నర్సంపేటలో ప్రద ర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ బహిరంగ సభకు కేరళ ప్యానల్ స్పీకర్ ఎమ్మెల్యే కేకే రేమ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్‌ఓంకార్, ఏపీ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులు కాటం నాగభూషణం, గాధగోని రవి, పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, ఏఐఎఫ్‌డీడబ్ల్యూ జాతీయ కార్యదర్శి అనీష్‌జార్జ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

ఈ సమావేశంలో ఎంసీపీఐ (యు) వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నగర నాయకులు ఎగ్గెని మల్లికార్జున్, గోరంటాల శరత్ బాబు, రాయినేని ఐలయ్య, జడబోయిన నరసయ్య పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల్లో మహిళలకే అధిక ప్రాధాన్యత : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల్లో మహిళలకు అధిక ప్రాధన్యనిస్తూ హక్కులను గౌరవిస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో 74 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళ సంక్షేమ పథకాలతో సాధికారిత సాధనకు కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలకు రక్షణ కల్పించడంతోపాటు వారి హక్కలను కాపాడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి పేద, సామాన్య ప్రజానీకానికి అండగా నిలుస్తున్నాడన్నారు. ప్రత్యేకించి కళ్యాణలక్ష్మి పథకంతో పెండ్లీ కూతురు తల్లిని లబ్దిదారురాలిగా రూ.1,0116 కానుకగా అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సీ.శ్రీనివాసులు, నర్సంపేట, ఖానాపురం, నల్లబెల్లి ఎంపీపీలు మోతె కలమ్మ, వేములపల్లి ప్రకాశ్‌రావు, ఊడ్గుల సునిత ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాంనర్సయ్య, నామాల సత్యనారాయణ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సాధకుల స్ఫూర్తితో అనాథలకు అండగా



నవతెలంగాణ-హన్మకొండ

జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నక్కలగుట్ట హరిత కాకతీయలో జరుగుతున్న యోగ శిక్షణ శిబిర సాధకుల సహాయ సహకారాలతో హనుమకొండలోని ఆశ్రమాల్లో ఉంటున్న వారికి అండగా నిలుస్తున్నామని ప్రముఖ యోగాగురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు. గత మూడేళ్లుగా ప్రతిరోజు యోగాశిక్షణ తరగతులు జరుగుతున్నాయని, ఈయోగా సాధకుల స్ఫూర్తి, పూర్తి సహకారంతో హనుమకొండలోని వివిధఆశ్రమాలకు నిత్యవసర వస్తువులైన బియ్యం, బట్టలు, పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేస్తూ బుధవారం జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఇందిరా సహకారంతో 50 కేజీల బియ్యాన్ని ఆశ్రమాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, రాజా, ఆనందంలు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి అండగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-దేవరుప్పుల

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తెమట్టేలు అందజేస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు పెద్దమడూరు గ్రామానికి చెందిన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. బుధవారం మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన మేడ సోమేల్ల-ఎల్లయ్య దంపతుల కూతురు రేణుక వివాహం సందర్భంగా పుస్తె మట్టెలు అందజేశారు. ఆడబిడ్డ వివాహానికి చేయూతనందించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కు వధూవు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుపోతుల శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి గిరి, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, ఉప సర్పంచ్ మానుపటి వెంకటేష్, నాయకపు శేఖర్, బబ్బురి రవి, నాయకపు శ్రీనివాస్, చంద్రగిరి సంపత్, పెద్దగోని వెంకటయ్య, కారుపోతుల రాజు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య



నవతెలంగాణ-తొర్రూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్ర అన్నారు. బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అంబేద్కర్ నగర్ యందు మురికి కాల్వలను శుభ్రం చేయడం, కాలువల పక్కన ఉన్న చెట్లను తొలగించడం జరిగిందన్నారు. పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. అపరిశుభ్ర వాతావరణంతో వ్యాధులు ప్రబలుతాయని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం వలన వ్యాధులకు దూరం ఉండవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను వినియోగించుకోవాలని, తమ ఇంట్లో ఉన్న అక్కరకు రాని వస్తువులను మున్సిపాలిటీ సెంటర్లో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ పట్టాభి, జవాన్ రాజశేఖర్, సిబ్బంది ఉప్పలయ్య, నల్లుప్పలయ్య, అశోక్, హరీష్, ప్రభాకర్, లక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి

వ్యాకాస జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనందరావు



నవతెలంగాణ-బయ్యారం

ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బల్లెం ఆనంద రావు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొత్తపేట, నామలపాడు గ్రామ పంచాయతీలలో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మండుటెండలో చెమటోడ్చి పని చేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు అందకపోవడం చాలా బాధాకరమన్నారు. వేతనాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. చట్ట ప్రకారం వారం రోజులలో వేతనాలు అందించాలని, కానీ ఉన్న అధికారులు మాత్రం మూడు నుంచి నాలుగు వారాలు గడుస్తున్న నేటికీ వేతనాలు అందించక పోవడం ఏంటని ప్రశ్నించారు. ఉపాధి చట్టంలో మంచినీళ్లు, టెంటు, పారా, గడ్డపార వంటి సౌకర్యాలను ఉన్నప్పటికీ అవి అమలు నోచుకోవడం లేదన్నారు. ఎక్కువ గంటలు పని చేయడంతో కూలీలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధపాతకన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో గాయపడిన వారిని తక్షణమే వారికి ఆర్థిక సాయం అందించాలని, పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా రోజు వారికి 200 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పప్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ సీపీఎస్ఈయు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో టిఎస్ సీపీఎస్‌ఈయు మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్‌చే 2 వేల మందికి పంపిణి మజ్జిగ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ 2004 తరువాత ఉద్యోగంలోకి వచ్చిన వారికీ పెన్షన్ లేకపోవడం అనేది దారుణమైన విషయం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మండల అధ్యక్షులు భానోత్ రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ సంకు సత్తిరెడ్డి, టిఎస్ టిటిఎఫ్ జిల్లా నాయకులు రంగన్న, సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి, మండల ప్రధాన కార్యదర్శి రామారావు, రవి, భాస్కర్, బాపుసింగ్, సర్పంచ్ బోడ రమేష్ నాయక్, సుధాకర్ నాయక్, సంఘం రాష్ట్ర కార్యదర్శి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్, రఫీ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎంపిపి చిట్ల జయశ్రీ అన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని పీహెచ్‌సీ డాక్టర్ కరుణాకర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన ఆరోగ్య సమితి కమిటీ మీటింగ్‌కి హాజరైన జేపీసీ చైర్మన్ జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పీహెచ్‌సీ నిధులకు సంబంధించిన రికార్డులని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఇంకా హాస్పిటల్‌కి కావాల్సిన అవసరాల గురించి హాస్పిటల్ సిబ్బంది, ఏఎన్ఎంలతో చర్చించి అట్టి అవసరాలను త్వరగా సమకూర్చవలసిందిగా గౌరవ సభ్యులందరి సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా పీహెచ్‌సీకి గత కొన్ని రోజులుగా యూడీసీ పోస్టు ఖాళీగా ఉన్నందున, భర్తీ చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాలఘనపురం సర్పంచ్ సాదం విజయ మనోహర్, ఎనబావి సర్పంచ్ గుజ్జురొత్తు చిన యాదమ్మ, ఎంపీడీవో మల్లికార్జున్, ఎమ్మార్వో అంజయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ హంసమ్మ, పీహెచ్‌సీ సూపర్వైజర్ సురేష్, దయామని, ఏపీఎంవో నీలం స్వాతి, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం స్టేషన్ గ్రామ పరిధిలోని బ్రహ్మంగారి తండా ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణానికి బుధవారం గ్రామ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. 23 లక్షల రూపాయలతో మనఊరు-మనబడి పథకంలో ప్రభుత్వం పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. రెండు గదులు వరండాతో పాటు ఉపాధి హామీ పథకంలో టాయిలెట్లు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్, వార్డు సభ్యురాలు బానోత్ పద్మ బాలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ బద్రు నాయక్, పిఆర్ ఏఈ మానస, ఈవో అశోక్ కుమార్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ ఖాదర్, హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ కోసల జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

అడ్వర్టైజ్మెంట్ బోర్డులను తొలగించాలి

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

రోడ్డును, ఫుట్ పాత్‌లను ఆక్రమించి ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డులను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. బుధవారం రోడ్డును ఆక్రమించి ఉన్న బోర్డ్‌లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డును ఆక్రమించి ఉన్న బోర్డులను వెంటనే తొలగించాలని లేనియెడల మున్సిపల్ సిబ్బందిచే తొలగించి జరిమానా విధిస్తామన్నారు. రోడ్డును, ఫుడ్ పాత్‌ను ఆక్రమించడం వలన పాదచారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని, ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ఫుట్ పాత్‌పై నిర్మించిన వాటిని వెంటనే తొలగించాలని కమిషనర్ సింగారపు కుమార్ ఆదేశించారు. దుకాణ దారులు తమ యొక్క లైసెన్స్ ఫీజును రెన్యువల్ చేసుకోవాలని లేనియెడల షాపును సీజ్ చేయ పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు పట్టాభి, రాజయ్య, కనకరాజు, వెంకన్న, రాంబాయి, బిల్ కలెక్టర్లు, శంకర్, యాకయ్య, ఉపేందర్, వెంకన్న, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీల్లో ఇనుగుర్తి క్రీడాకారుల ఉత్తమ ప్రదర్శన

100 మీటర్‌ల రన్నింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన భూక్య అనిల్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాబాద్‌లో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలం నుండి వివిధ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరుస్తూ విజయం సాధిస్తున్నారు. దీనిలో భాగంగా ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లికి చెందిన భూక్య రవి కుమారుడు భూక్య అనిల్ 100 మీటర్‌ల రన్నింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ గతంలో కాకతీయ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొని అనేక విజయాలు సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన అనిల్‌ను ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ రెఫరీ, జెడ్పిఎస్ఎస్ పిఈటీ కొమ్ము రాజేందర్‌తో పాటు, ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రాంమూర్తి, అయ్యగారిపల్లి సర్పంచ్ మామిడి శోభన్ బాబు, గ్రామ ప్రజలు భూక్య అనిల్‌ను అభినందించారు.

రైతులకు అండగా ఉంటాం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రి సత్యవతి



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలం, శ్రీరామగిరి పీఏసీఎస్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం సెంటర్ సందర్శించి రైతులుఎవరు అధైర్య పడవద్దు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతుల ధైర్యం నింపారు. ఈ సందర్భంగా మంత్రి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించిన మొత్తం ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని సేకరించాలని, తేమ పేరుతో రైతులను ఇబ్బందుకు గురిచేయొద్దని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా సేకరిస్తామని, రైతులు ఆదోళన చెందవద్దని రైతులకు మంత్రి సత్యవతి రాథోడ్ భరోసా కల్పించారు. ధాన్యాన్ని రోజువారీగా కాంటాలు నిర్వహించి కాంటాలు నిర్వహించిన వాటిని వెంటనే మిల్లర్లకు ఎగుమతి చేయాలని తెలిపారు. నిర్వాహకులు సక్రమంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు ఏర్పాటు చేసి వారు తీసుకొచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించారు. రైతుల ఇబ్బందులు గుర్తించి సెంటర్ ఇన్చార్జులు వెంట వెంటనే పనులు నిర్వహించాలన్నారు. ఇక్కడి రైతులకు ఏది అవసరం వచ్చినా డిసిబి చూసుకోవాలని తెలిపారు. వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని తొందరగా కాంటాలు నిర్వహించి లారీలో ఎగుమతి చేయించి మిల్లర్లవద్ద సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు. మీకు అండగా ఉంటానని నీకు ఏ ఆపద వచ్చినా నేను వచ్చి మీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



ఎల్లయ్య ఆశయాలు కొనసాగిస్తాం

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి, కార్మికుల కర్షకుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన కామ్రేడ్ గొట్టిపర్తి ఎల్లయ్య ఆశయాలు కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. మండలంలోని బొమ్మెర గ్రామంలో బుధవారం రోజున వారి స్మారక సభ నిర్వహించి, గొట్టిపర్తి ఎల్లయ్య స్మారక స్థూపాన్ని సింగారపు రమేష్ ఆవిష్కరించారు. సీపీఎం మండల నాయకులు సోమసత్యం అధ్యక్షత వహించిన సమావేశంలో రమేష్ మాట్లాడారు. గొట్టిపర్తి ఎల్లయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎల్లయ్య నిరంతరం ప్రజా ఉద్యమాల కొరకు పార్టీ నిర్మాణం కొరకు తన జీవితమంతాఅంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, ఎస్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యములతో కలిసి అనేక భూ పోరాటాలు నిర్వహించారని తెలిపారు. అమరులు మాజీ సర్పంచ్ సోమ సోమనర్సయ్యతో పాటు కలిసి గ్రామంలో జమీందారులకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు ఇళ్ల పంపిణీ చేసిన ఘనత ఎల్లయ్యకే దక్కిందన్నారు. కామ్రేడ్ ఎల్లయ్య స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి పేద ప్రజలకు అండదండగా ఉండడమే ఎల్లయ్యకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం, సీపీఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, మాసంపల్లి నాగయ్య ప్రజానాట్యమండలి నాయకులు తోటరాజు, కాకర్ల రమేష్, కాకర్ల బాబు, మంద వెంకన్న, గోగుల యాదగిరి, సోమ నరసయ్య, బొగ్గుల బిక్షపతి, గుడికందుల సోమ నరసయ్య, గొట్టిపర్తి వెంకటయ్య, బిక్షం, భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విత్తన కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పించాలి

రైతు ధరంసోత్ చందులాల్ ఫిర్యాదు



నవతెలంగాణ-తొర్రూరు

తమ కంపెనీ విత్తనాలు వాడితే అధిక దిగుబడి వస్తుందని చెప్పి తీరా పంట వేసాక పూత, కాత లేక నష్టపోయిన మిరప రైతు సదరు విత్తన కంపెనీ నుంచి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్‌కు కురవి మండలం గాజ్యా తండా పంచాయతీ పరిధిలోని టేకుల తండాకు చెందిన బాధిత రైతు ధరంసోత్ చందూలాల్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు చందూలాల్ మాట్లాడుతూ మిరప పంట సాగు చేసి ఆశించిన దిగుబడి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆశపడ్డానని, కానీ నకిలీ మిరప విత్తనాలు తనకు అంటగట్టడంతో పంట నష్టపోయి ఆర్థికంగా చితికిపోయానని తెలిపారు. శ్రీలక్ష్మి పెస్టిసైడ్స్, సీడ్స్ సంస్థకు చెందిన మిరప విత్తనాలు కొనుగోలు చేసి కురవి మండలం టేకుల తండా పరిధిలో మూడు ఎకరాల్లో మిరప పంట వేసానని, మిరప దిగుబడి బాగా రావాలని రూ.5 లక్షల మేర పెట్టుబడి పెట్టానని తెలిపారు. శ్రీ లక్ష్మీ పెస్టిసైడ్స్ సీడ్స్ సంస్థ మాటలు నమ్మి మిరప పంట సాగు చేస్తే కాత, పూత రాలేదని, 1కిలో దిగుబడి కూడా రాలేదని, దీంతో ఆర్థికంగా నష్టపోయానని పేర్కొన్నారు. విత్తనకంపెనీ మోసంపై ఉద్యాన శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు పంటను పరిశీలించి నష్టంజరిగినట్లు రిపోర్టు అందించినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని, సాగు ఖర్చులు, పరిహారం కింద రూ. 25 లక్షలు అందించాలని రైతు కోరారు. మిరప విత్తన కంపెనీకి నోటీసులు పంపి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని డిసిఐసి ఇన్చార్జి సుధాకర్ రైతుకు హామీ ఇచ్చారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు బిల్లులు తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ కవర్లు భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, ఉత్పత్తి చేసినా క్రిమినల్, పీడీ యాక్ట్ నమోదు చేసే వీలుందన్నారు. రైతులను మోసగిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని, నాసిరకం విత్తనాలు అంటగడితే వారికి పరిహారం చెల్లించాల్సి ఉంటుందని సుధాకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఐసి డైరెక్టర్ షేక్ జానీ పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో మంత్రి ఎర్రబెల్లి పూజలు



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ దేవతలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ముత్తారంలో దుర్గామాత ఆలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు బిఆర్ఎస్ మండల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణ పల్లెల్లో ప్రజలు నిర్వహించే గ్రామ దేవతల పండుగలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతకింది ఉపేందర్, గ్రామ ఉపసర్పంచ్ కూనూరు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ భూమ రంగయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

దుర్గామాత ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం మండలంలోని ముత్తారంలో టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్‌లతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్, కాంగ్రెస్ నాయకులు అనుముల మల్లారెడ్డి, చిలువేరు పెద్ద పెంటయ్య, గనగాని రాజేందర్ గౌడ్, బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్, భూక్య శ్రీను నాయక్, లాకావత్ రవి నాయక్, నీరటి చంద్రయ్య, నారగోని ఎల్లయ్య, తిరుమలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్య, చిలువేరు సంపత్, పులి భాస్కర్, గుగ్గిళ్ళ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

హాజరుకాని అధికారుల పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం : ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా గత సర్వసభ్య సమావేశంలో ముఖ్యమైన వాటిని తీర్మానించిన విషయాలపై చర్చించారు. అనంతరం బుధవారం నిర్వహించే సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొని సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని 90శాతం పైగా విజయవంతం చేసిన వైద్యాధికారి వంశీకృష్ణను మండల సభ పక్షాన ఆయనను అభినందించారు. చిన్న నాగారం సర్పంచ్ గాయపూ జైపాల్ రెడ్డి నెల్లికుదురు నాగారం మీదుగా కేసముద్రం వెళ్లే రహదారికి ప్రక్కన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. నెల్లికుదురు విద్యుత్ శాఖ ఏఈ అధికారి స్పందించి త్వరలోనే ఈ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో నీటి ఇబ్బందులు ఉన్నాయని వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. నర్సులగూడెం గ్రామ ఎంపీటీసీ వేశాల కృష్ణయ్య గ్రామాలలో ఏ కార్యక్రమం జరిగిన మాకు గుర్తింపు ఇవ్వడం లేదని నిధులు కూడా మంజూరు లేవని మాకు కొన్ని నిధులు ఇప్పించి ప్రతీ ప్రోగ్రాంలో మమ్ములను పిలవాలని, ప్రభుత్వ పనులకు బిల్లులు చెల్లించాలని తెలిపారు. సంబంధిత ఏఈ రాజశేఖర్ మాట్లాడుతూ త్వరలోనే బిల్లు విడుదల అవుతాయని తెలిపారు. రతిరామ్‌తండా గ్రామంలో అధికారులు కాంట్రాక్టు కుమ్మక్కై పేద ప్రజలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రతిరాంతండా గుగులోతు మదన్ ఐటిడిఏ ఏఈ నిలదీశారు. ఐటీడీఏ ఏఈ స్పందిస్తూ అలా జరగలేదు. ఎవరితోటి కుమ్మక్కై పనులు నిర్వహించట్లేదని నిక్కచ్చిగా చెప్పేశారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రైతుల కోసం జిలుగులు అన్ని ఆగ్రోస్ సెంటర్, ఫర్టిలైజర్ షాపులో సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, ఎంపీడీవో శేషాద్రి, డిప్యూటీ తహసిల్దార్ తరంగిణి, ఎంపీటీసీలు వెన్నాకుల వాణి, దూడే నల్లని శోభ మదన్లాల్, సర్పంచులు వీరవెల్లి యాదగిరి రెడ్డి, గాయపు జైపాల్ రెడ్డి, భీముడు, వెలిశాల లక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యుడు రహిమాన్, వివిధ శాఖల అధికారులు ఎంఈఓ రాము, స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరీ, పశు వైద్యాధికారి డాక్టర్ సోమ శ్రీను, పంచాయతీరాజ్ శాఖ ఏఈ రాజశేఖర్, విద్యుత్తు శాఖ ఏఈలు భార్గవి, సంధ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలులో కాలయాపన తగదు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనుగోలులో కాలయాపన చేయడం తగదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20రోజులుగా కేంద్రంలోకి ఒక్క లారీ రాలేదని, కొలిచిన ధాన్యంకు రశీదులు కూడా ఇవ్వడం లేదని స్వయంగా రైతులే చెబుతున్నారన్నారు. తరుగు పేరిట మిల్లర్లు అవలంభిస్తున్న తీరు మార్చుకోవాలని హితవు పలికారు. సీఎం కేసీఆర్ తడిసిన ధాన్యం సైతం కొంటామని చెప్పి, నష్టపోయిన రైతులకు నేటికీ పంట నష్ట పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. తక్షణమే ధాన్యం బస్తాలు తరలించాలని, తరుగును అరికట్టాలని, తడిసిన ధాన్యంకు రూ. 10వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోత్స్న, ఉపాధ్యక్షురాలు ప్రశాంతి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి రాజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత్, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గిరిప్రసాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి : సీపీఐ



నవతెలంగాణ-గార్ల

సిద్ధాంతాన్ని ఆచరణలో చూపి నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన నల్లమల్ల గిరిప్రసాద్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు, సాయుధ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ 26వ వర్ధంతిని సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిప్రసాద్ మధ్యతరగతి కుటుంబంలో జన్మించినప్పటికి అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. కళాశాల చదువుకు స్వస్తి చెప్పి రాజకీయాల్లోకి వచ్చి గ్రామ రక్షణ దళాలలో సభ్యునిగా చేరి ఆంధ్ర మహాసభలో పని చేస్తూనిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తపాకీ పట్టి పోరాటం చేశారన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకులుగా, శాసన సభ్యులుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలకు రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, భరత్, యశ్వంత్, నాగయ్య, శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవంగర

ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గంట్లకుంట శివారు అమర్‌సింగ్ తండాకు చెందిన జాటోత్ శ్రీను (45) తనకున్న కొద్దిపాటి పొలంతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ అవసరాలకు కోసం అప్పు చేశాడు. అప్పు తీర్చే మార్గం కనిపించకపోవడంతో, జీవితంపై విరక్తి చెంది తెల్లవారుజామున తన పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య సరోజ, కొడుకు అనిల్ కుమార్, కూతురు మమత ఉన్నారు. శ్రీను కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొనసాగుతున్న ఐకేపీ వీవోఏల సమ్మె



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ఐకెపి వీవోఏలు చేపట్టిన సమ్మె పై ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఐకెపి వివోఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 38వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ సంస్థ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య భీమా సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వీవోఏల వ్యక్తిగత ఖాతాలో ప్రతినెల వేతనాలు జమా చేయాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా నియమించాలని, పొదుపు సంఘాల సభ్యులందరికి అభయహస్తం నగదు వాపస్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పావలా వడ్డీలు సంఘాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభారాణి, జిల్లా కన్వీనర్ చింత మౌనిక, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ఉమ, ఎం.వినోద, అనిత, అరుణ, కల్పన, చంద్రకళ, వీరలక్ష్మి, జి.లక్ష్మి, శారద, రజిని, సరిత, సునీత, మాలతి, సురేష్, మనోహర్, మంగ్యి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి పథకం



నవతెలంగాణ-దేవరుప్పుల

పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లు భారం కావద్దని సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పేదలను ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నారని సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చిన్న మడూర్ గ్రామానికి చెందిన కళ్యాణలక్ష్మి పథకం లబ్దిదారులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జనగాం సంతోష్, జిల్లా యువజన నాయకులు వంగ అర్జున్, నాయకులు నర్సయ్య భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని మచ్చుపహడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోచమ్మ దేవాలయంలో పోచమ్మ విగ్రహాన్ని బుధవారం ఘనంగా ప్రతిష్ఠించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. గురువారం పెద్దమ్మ, పోచమ్మ దుర్గమ్మలకు బోనాలు సమర్పిస్తారని సర్పంచ్ శివరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అంబేద్కర్, కుమ్మరి కులస్తులు రాయారపు రాజశేఖర్, బలకిస్టయ్య, నర్సింహులు, సత్తయ్, రామచంద్రయ్య, నాగరాజు, పూజారి, నాగభూషణం శర్మ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-లింగాలఘనపురం

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. లింగాలఘనపురం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జేపీఎస్‌లు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం స్టేషన్లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో చిరంజీవి సంతోష్ యాదవ్ - సింధూర వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. వారి వెంట జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, సర్పంచ్ గణపార సరితా రమేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు టేకుల శ్రీనివాస్, చిలివేరు సమ్మిగౌడ్, మిట్టకడుపు మహేందర్, రాము, కుమార్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూరు రూరల్

మున్సిపల్ కేంద్రంలోని దుబ్బాతండా, అమర్సింగ్ తండా గ్రామపంచాయితీ పరిధిలో గుడుంబా స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించినట్లు స్థానిక ఎస్సై గుండాతి సతీష్ తెలిపారు. ఈ దాడుల్లో 500 వందల లీటర్లు బెల్లం పానకం ధ్వంసం చేసి బాధవత్ వెంకన్న, భూక్యా అమీనాల నుండి 2 క్వింటల్ నల్లబెల్లం, 10 కేజీ పట్టిక, 20 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకోని వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. గుడుంబా తయారీకి ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిషేధిత వస్తువులు ఎవరు విక్రయించిన, కొనుగోలు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ : ఎస్ఐ



నవతెలంగాణ-శాయంపేట

విత్తన విక్రయ దుకాణదారులు నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తే పీడీయాక్ట్ కేసు నమోదు చేస్తామని ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాలలోని ఫర్టిలైజర్ షాపులను బుధవారం ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. విత్తనాల ప్యాకెట్లను, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విత్తనవిక్రయ దుకాణాలలో కాలం చెల్లిన విత్తనపు సంచులు రైతులకు విక్రయించిన, నకిలీవిత్తనాలు అమ్మిన, అధిక ధరలకు అమ్మినా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల, పురుగు మందుల, విత్తనాల ధరల పట్టికను దుకాణం ముందు రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు.

గ్రామంలో నిరంతరం అభివృద్ధి పనులు



నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారం మేరకు నిరంతరం అభివద్ధి పనులు జరుగుతున్నాయని గ్రామసర్పంచ్ గారెనర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చందుబజార్ ప్రధానరోడ్డు మార్గంలో పైప్‌లైన్‌తో కూడిన మోరిఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి ప్రత్యేక చొరవచూపడంతో అభివృద్ధి పనులు చేయడం సాధ్యమవుతుందన్నారు. గ్రామంలో ప్రజా శ్రేయస్సుకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనినిచేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలు ఇస్తున్న సహకార మరువలేనిదన్నారు. ఆయనతోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోత్ అశోక్‌నాయక్, కారోబార్ మల్లయ్య తదితరులు ఉన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. కార్మిక, ఉద్యోగసంక్షేమ మాసోత్సవంలోభాగంగా పోచమ్మకుంట పీహెచ్‌సీలో కార్మికుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న సంపూర్ణ ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ కార్మికుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అనికార్మిక గుర్తింపుకార్డు ఉన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 19వేలమందికి లబ్దిచేకూరేలా 23 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 31న నిర్వహించనున్న భారీ ర్యాలీ, బహిరంగసభ ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హాజరువుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మోహన్, కార్మిక మాసోత్సవ కోఆర్డినేటర్ కెషోజు ప్రణయ్,సురారి కష్ణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2024 ఏడాది పద్మ అవార్డుల కొరకు దరఖాస్తులు

నవతెలంగాణ-వరంగల్

పద్మ అవార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి ఇందిర పేర్కొన్నారు. కళలు,ఆటలు,సంఘసేవలు, విద్య వైద్య, విజ్ఞానశాస్త్ర, సాంకేతిక, పరిశ్రమలు వంటి రంగాలల్లో విశిష్టమైన సేవలు చేసిన వారు 2024 జనవరి 26న పద్మ అవార్డులు పొందుటకు www.padmaa vards.gov.in ద్వారా దరఖాస్తులను చేసుకోవాల ని, సేవలకు సంబంధించిన వివరములు ప్రెస్ క్లిప్స్, ఫొటోతో మూడుసెట్‌లను ఈనెల 28 లోపు జిల్లా యువజన, క్రీడాల కార్యాలయం, ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో స్వయంగా అందజేయాలని పేర్కొన్నారు.

ధాన్యం నిల్వకై గోదాం ఏర్పాటు



నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం మండలంలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్ల వద్ద ధాన్యం నిల్వ ఉంచడానికి అవసరమైన స్థలం లేకపోవడంతో ధాన్యం నిల్వకై అదనంగా గోదాంను ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసి మిల్లర్ల వద్ద సరైన స్థలం లేక దిగుమతులు ఆలస్యమవుతుండడంతో సమస్యను ఎమ్మెల్యే దష్టికి తీసుకుపోగా మండలంలోని బుధరావుపేట ఫార్మర్‌ప్రొడ్యూసర్ కంపెనీ వారిని సమన్వయం చేసుకొని రైతులు ఇబ్బందిపడకుండా ధాన్యాన్ని గోదాంలో భద్రపరచాలని సూచించారు. అనంతరం బుధరావుపేట ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్, పాలక వర్గంతో ఎంపీపీ మాట్లాడి ముంగళవారిపేటలోని గోదాంను శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్‌కు ధాన్యం నిల్వ చేసుకొనుటకు అనుమతించారు. రైతులు తమ సొంత వాహనాలు ట్రాక్టర్లు గాని,లారీలు గాని,లేని వారు ప్రయివేటు గూడ్స్ వాహనాలు ఏర్పాటు చేసుకుని ధాన్యం దిగుమతికి ఏర్పాటు చేసుకోవాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుకి కతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ వెంట మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, సొసైటీ సిబ్బంది మేర్గు రాజు, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ కార్యదర్శి బిక్కి మురళి, సభ్యులు కొండ్ల మధు తదితరులు ఉన్నారు.

లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఇండ్ల స్థలాల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా అమలు చేయాలని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య ఒక ప్రకటలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ఇండ్ల స్థలాలను పేదలందరికి కేటాయించాలని, దళారులు, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా లబ్దిదారులను ఎంపిక చేయడానికి ఇంటింటా సర్వేచేసి అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని కోరారు.

మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలు స్వయం ఉపాధి రంగాలలో రాణించి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎఫ్‌ఎంఎం సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల నిరుద్యోగ మహిళలకు మగ్గం వర్క్ 45 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక పురోభివృద్దిని సాధిస్తే వారి కుటుంబాలు ఉన్నతంగా రాణిస్తాయన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ఉపాధి రంగాలలో రాణించగలిగితే ఇతరుల మీద ఆధారపడి జీవనం కొనసాగించాల్సిన అవసరం లేదన్నారు. ప్రతీమహిళ స్వయంఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించి ఇతరులకు ఆదర్శంగా ఆత్మగౌరవంతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎంఎం మండల కో-ఆర్డినేటర్ ఈసంపెల్లి సుదర్శన్, స్పంచ్‌లు కేతపాక శాంతిభగత్, ఎఫ్‌ఎంఎం సాంఘిక సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, జిల్లా మేనేజర్ బత్తుల కరుణ, మగ్గం వర్క్ ట్రైనింగ్ శిక్షకురాలు లతా, అంగన్‌వాడి టీచర్లు శారద, రమాదేవి, 40 మంది గ్రామ మహిళలు పాల్గొన్నారు. అనంతరం శిక్షణకు హాజరైన మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ మెటీరియల్ అందజేశారు.

సిద్దాపూర్‌లో గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో బుధవారం అగ్ని ప్రమాదం జరిగి రూ.40 వేల ఆస్తి నష్టం జరిగినట్లు స్థానిక సర్పంచ్ జనగాం ధనలక్ష్మీకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సిద్దాపూర్ గ్రామానికి చెందిన మందరాజు బాబు ఇంటి ఆవరణలో తన 5 ఎకరాలకు సంబందించిన వరిగడ్డిని వాముగా ఏర్పాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇంటి ముందు ఆవరణలో ఏర్పాటు చేసుకున్న గడ్డివాముకు ప్రమాదావశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా కాలుతుండగా గ్రామస్తుల సహాయంతో కొంతగడ్డిని ఆర్పివేసినట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయగా అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేయడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నట్లు స్థానిక సర్పంచ్ జనగాం ధనలక్ష్మీకిరణ్ తెలిపారు.

రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం నుంచి ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.

దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సంబంధితశాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూన్ 2 నుండి 21రోజుల పాటు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలపై శాఖల వారిగా చేపట్టే కార్యక్రమాలపై విధివిధానాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాల నిర్వహణకు కమిటీని నియమించ నున్నట్లు తెలిపారు. ఉత్సవాలనిర్వహణలో భాగంగా జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో వైభవోపేతంగా ఉత్సవాలు ఉండాలని ఆ దిశగా అన్ని శాఖల ఆధ్వర్యంలో ముందస్తు కార్యక్రమాలను రూపొందించుకోవాలని శాఖలవారిగా అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కూడా ఛాయా చిత్ర ప్రదర్శనలు ఉండాలని సూచించారు. పదేళ్లల్లో జిల్లాలో సాధించిన విజయాలు, అభివృద్ధిపై అన్ని శాఖలు పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు. ఈ ఉత్సవాల్లో అన్నిశాఖలు తాము సాధించిన విజయాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీఎం ఎ.బారి, డీఆర్‌వో వాసుచంద్ర, ఆర్‌డీవో రాము, డీఆర్‌డివో ఆకవరం శ్రీనివాస్‌కుమార్,డీపీవో జగదీశ్వర్, సీపీవో సత్యనారాయణరెడ్డి, జెడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, ఏసీపీ కిరణ్‌కుమార్, డీఎఫ్‌వో వసంత, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత, డీటీడబ్ల్యూవో ప్రేమకళా రెడ్డి, డీడబ్ల్యూవో మధురిమ, డీఏవో రవీందర్‌సింగ్, అగ్రికల్చర్ ఏడీఏ దామోదర్‌రెడ్డి, డీఈవో అబ్దుల్‌హై, డీఎంహెచ్‌వో సాంబశివరావు, జిల్లా టూరిజం అధికారి శివాజీ, ఇండస్ట్రీస్ జీఎం హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్ శ్రీసాయిఆశ్రిత్‌కు సన్మానించిన పోలీసు కమిషనర్



నవతెలంగాణ-హనుమకొండ

సివిల్స్‌పరీక్షల్లో 40వ ర్యాంకు సాధించిన శాఖమూరి శ్రీసాయిఆశ్రిత్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం అభినందించారు. సివిల్స్ పరీక్షలో ర్యాంక్ సాధించిన శ్రీసాయిఆశ్రిత్ వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీసాయిఆశ్రిత్‌కు వరంగల్ పోలీస్ కమిషనర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛంఅందించి అభినందించారు. అనంతరం శ్రీసాయి ఆశ్రిత్ సివిల్స్ పరీక్షలకు చదివిన తీరుతెన్నుల పోలీసుకమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు భవిష్యత్తులో నిరుపేదలకు పక్షాన నిలిచి వారి అభ్యున్నతి కోసం విధినిర్వహణలో ముందుకు సాగాలని, చిరుప్రాయంలోనే మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం అభినందనీయమని, అలాగే నేటి యువతకు స్ఫూర్తిగానిలుస్తూ సివిల్స్‌ర్యాంకులు సాధించిన జయసింహరెడ్డి, పత్తిపాక సాయికిరణ్, కొట్టే రుత్విక్‌సాయి, మందఅపూర్వ, కొయ్యడ ప్రవీణ్‌కుమార్‌లకు వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందనలు తెలపడంతో పాటు, తమ పిల్లలను సివిల్స్ పరీక్షల్లో ర్యాంకు సాధించడంలో కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసిపి శ్రీనివాస్, శ్రీసాయి ఆశ్రిక్ తండ్రి అమర్ పాల్గొన్నారు.

కుక్కల శస్త్ర చికిత్స కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి 1వ డివిజన్ హసన్‌పర్తి వద్ద బల్దియా నిర్వహిస్తున్న కుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స థియేటర్‌లో కొనసాగుతున్న కుక్కల ఆపరేషన్ తీరును కమిషనర్ పరిశీలించారు. వీధి కుక్కల బెడద ను నియంత్రించడానికి ప్రతిరోజు 30 కుక్కలకు సంతానం కలుగకుండ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని, మరిన్నిశస్త్ర చికిత్సలను పెంచుటకు చర్యలు చేపట్టాలని, దీని వల్ల నిర్దిష్ట సమయంలోనే వీధి కుక్కల పుట్టుకను తక్కువ సమయంలోనే నియంత్రించవచ్చని అన్నారు. ఆయా ప్రభావిత ప్రాంతాల్లో ప్రణాళికబద్దంగా కుక్కలను పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా బోనులో గల కుక్కల ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలోఇంచార్జి అదనపు కమిషనర్ అనిస్‌ఉర్‌రషీద్, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, వెటర్నరీ డాక్టర్ గోపాల్ రావు, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకప్ ఆర్చరీ పోటీలకు ఆర్‌డిఎఫ్ విద్యార్థులు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కాజీపేటలో బుధవారం సీఎంకప్ ఆర్చరీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ నుండి సుమారు 34 క్రీడాకారులు పాల్గొన్నారు. ఆర్డిఎఫ్ ఆర్చరీ అకాడమీ నుండి బాలురవిభాగంలో బి.గంగరాజు, ఎ.వెంకటేష్ బాలికల విభాగంలో ఎం. స్ఫూర్తి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ తెలిపారు. ఈ క్రీడాకారులు మే 28 నుండి 31 వరకు గచ్చిబౌలిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఆర్చరీ టోర్నమెంట్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్చరీ కోచ్ గుగులోత్ చందూలాల్, జయ దాస్,వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఎఐ ఏకాంబ్రం, రమేష్, భిక్షపతి, మూర్తి, మధుకర్, మహిపాల్, శ్రీలత అభినందించారు.

రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్న వడ్లు కొనుగోలు చేయకపోవడం చాలా బాధాకరమని వాతావరణం లో వచ్చిన మార్పులతో రైతులుచాలా ఇబ్బంది పడుతున్నారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావుఅన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మం డలంలోని గోపనపెల్లిలో సొసైటీ కొనుగోలు కేంద్రం బుధవారం సందర్శించి రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరుగు తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, నాయకులు బెల్లం రాజు, ఎండీ పాష, బెల్లం కుమారస్వామి, గడ్డం రాజశేఖర్, నాంపల్లి బిక్షపతి, బెల్లం కుమారస్వామి, కాసు రాములు, సదా పరుషరములు రేణుక, నాంపల్లి రాములు ఎల్లమ్మ, నంపెల్లి, నీలమ్మ, రైతులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ప్రజలకు అందించడం ప్రభుత్వం బాధ్యత

నవతెలంగాణ-రాయపర్తి

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమని అంతటి ఘన చరిత్ర కలిగిన రాజ్యాంగాన్ని ప్రజలకు పంపిణీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని దళిత శక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షుడు గారె వెంకటస్వామి అన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. తదుపరి తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ సూర్యకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కొత్తూరు మల్లేష్, బూడిద అశోక్, కందుకూరి మధు, కందుకూరి మనోజ్, రాజేష్, శ్రీనివాస్, ప్రవీణ్, ప్రసాద్,ప్రశాంత్, ఎల్లయ్య హరీష్ పాల్గొన్నారు.

ఇచ్చేది గోరంత..ముంచేది కొండంత

నవతెలంగాణ-ఆత్మకూర్

గోరంత రైతుబంధు ఇస్తూ.. రైతులను అన్ని విధాలుగా కొండంత ముంచుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పతనం అంచున ఉందని జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. మండలంలోని పెద్దాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ అకాల వర్షానికి భారీగా నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం అందిస్తామని హామీలు ఇచ్చి నెలలు గడుస్తున్న ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత కరెంటుతో పాటు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించామని అన్నారు. రైతులు పండించిన ధాన్యంలో 10 కేజీల వరకు దోచుకుంటుంటే అధికారులు ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. రైతును రాజుగా చూడాలంటే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే రైతుల మధ్య ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు మహిళా కూలీ మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో బుధవారం మొక్కజొన్న కంకులు మిల్లు పట్టడానికి వచ్చిన కూలీలు తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌పై వెళ్తుండగా జారి కింద పడడంతో గూడూరు మండలం చక్రుతండాకు చెందిన లకావత్ ఉపేంద్ర (35) అక్కడికక్కడే మృతి చెందింది. మిగతా మరో ముగ్గురు కూలీలకు తీవ్ర గాయాలు కాగా గ్రామానికి చెందిన ఓ రైతు చేను వద్ద సంఘటన జరగగా రోడ్డు ప్రమాదంలో సంఘటన జరిగినట్టు చిత్రీకరిస్తున్నారని స్థానికులు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 పుస్తకం ఆవిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 పుస్తకంను బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరణ చేశారు. జిల్లాలో పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, సామాజికవేత్తలకు తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ముద్రించి జిల్లాకు పంపిన తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 పుస్తకమని కలెక్టర్ తెలిపారు. ఈ పుస్తకం నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు , మేధావులకు, విద్యావేత్తలకు ఎంతో ఉపయోగపడుతుందని, తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్, వివిధ పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పుస్తకం ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతా పథకాల కార్యక్రమాల పూర్తి సమాచారాన్ని విశ్లేషిస్తుందని, రాష్ట్రం సాధించిన ప్రధాన విజయాలను ప్రముఖంగా పేర్కొనడం జరిగిందని, ప్రభుత్వ పాలనకు పారదర్శకత కల్పించడంతో పాటు బంగారు తెలంగాణ సాధనకు భవిష్యత్ మార్గాలకై సమగ్రమైన అధ్యయనం చేసే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. 311 పేజీలు ఉన్న ఈ పుస్తకంను అవసరమున్న వారు ముఖ్య ప్రణాళిక అధికారి,సీపీవో కార్యాలయంలో రూ.150లు చెల్లించి పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి అంకిత్ శంకువార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, జిల్లా పౌర సంబంధాల శాఖ ఏడి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

శివాలయంలో ఎమ్మెల్యే పెద్ది దంపతుల పూజలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు బుధవారం ఉదయం గణపతి పూజ ఇతర పూజలు నిర్వహించి వేద పండితులు గ్రామంలోని దంపతులచే రుద్ర మహాహోమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలంతా ఎల్లవేళలా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు. శివాలయంలో సాయంత్రం గ్రామ ఆడపడుచులచే మహా కుంకుమార్చన పూజలు నిర్వహించిన వేద పండితులు గంగా ప్రసాద్ శర్మ బందం. నేడు విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారావు, ఎంపీటీసీ జన్ను జయరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామాభివద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ బాలుడికి ఉపకరణాలు పంపిణీ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని సుబ్బాయపల్లెకు చెందిన దివ్యాంగ బాలుడు అభిరామ్‌కు రూ.15 వేల విలువైన ఉచిత ఉపకరణాలను వడ్డెపల్లిలోని సంస్థ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థి అభిరామ్ పుట్టగానే పోలియోసోకడం వల్ల రెండుకాళ్ళు బలహీనంగా మారి సరిగా నడవలేని పరిస్థితి వచ్చిందని, దానిని గమనించి వైద్యుడి సలహామేరకు అతడి రెండు కాళ్ళు సరిపడే డివైజ్ లను తయారు చేయించి అందివ్వడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. అదేవిధంగా కార్యక్రమంలో నిరుపేద మహిళ రాధికకు 25 కిలోల బియ్యంతో పాటుగా నిత్యవసరాల కోసం రూ.2వేల నగదును ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ సమావేశంలో దాతలు గజ్జల స్వరూపరాణి, వడ్లకొండ దయాకర్‌లతో పాటుగా ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు రాపాక సోమయ్య, ఉదయశ్రీ ప్రభాకర్, వీణావాణి, అంజనీదేవి, గురిజాల శశికల, విష్ణుమూర్తి, కార్తీకక రాజు, రజిత, సాగరిక తదితరులు పాల్గొన్నారు.

ఎల్లాపూర్‌లో ప్రభుత్వ భూమిని కాపాడాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎల్లాపూర్ రెవెన్యూ శివారు సర్వే నెం.246/1 లోని 12-13 ఎకరాల భూమిని ఎలాంటి క్రయ విక్రయాలు చేయకుండా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయకుండా చూడాలని ప్రభుత్వ భూముల పరిరక్షణ జేఏసీ కమిటీ బుధవారం తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఎల్లాపూర్ శివారులోని సరేం నెంబర్ 246/1 లోని 12-13 ఎకరాల భూమిని ఎల్లాపూర్ ప్రజల ప్రయోజనాల కోసం భూయజమాని దివంగత చకిలం రాజలింగం దానం ఇచ్చినట్లు తెలిపారు. ఈ భూమిలో 2-16 ఎకరాల భూమిని చేపల పెంపకం కేంద్రానికి, ఎల్లాపూర్ మొదటి పాఠశాల కోసం, కొంత భాగం గ్రామ పంచాయతీ అవసరాల కోసం కేటాయించినట్లు తెలిపారు. ఈ భూమిని కొంత మంది ఆక్రమణకు పాల్పడుతున్నారని తెలిపారు. గ్రామంలోని యువత సంఘటితమై దాత గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం ఇచ్చిన భూమిని కాపాడేందుకు ప్రభుత్వ భూముల పరిరక్షణ జేఏసీ కమిటీగా ఏర్పడి పోటానికి సిద్ధమై ఆ భూమిని కాపాడేందుకు కంకణబద్దులై పనిచేస్తున్నారని తెలిపారు. కోట్ల విలువైన భూమిని కొంత మంది స్వార్థపరుల, ఆక్రమణదారుల నుంచి కాపాడి ఆ భూమిని ఎల్లాపూర్ గ్రామ ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడేందుకు సహకరించాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా తహశీల్దారును కలిసిన వారిలో ప్రభుత్వ భూముల పరిరక్షణ జేఏసీ కమిటీ అధ్యక్షులు రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి వెలిశోజు బుచ్చిరాములు, కోశాధికారి మోతే మధుసూదన్ రెడ్డి, సహాయకార్యదర్శి ఎండి.షేక్‌బాబ్, ఆర్గనైజర్ ఎర్ర నాగరాజు, సభ్యులు రేనుకుంట్ల తిరుపతి, గోపనబోయిన రవీందర్, తదితరులున్నారు.

ప్రణాళికాబద్ధంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి సమస్య రాకుండా చర్యలు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ-సుబేదారి

బుధవారం హైదరాబాద్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీకత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుమతి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని, అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4 లక్షల రైతుల నుంచి 38 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని. గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు.

జిల్లాలలో రైస్‌మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని, దీనివల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు తప్పనిసరిగా ధాన్యం పంపాలని, రైస్ మిల్లులలో ఉన్న స్థలంలో దాన్యం దిగుబడి చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆగకుండా ప్రతిరోజు జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మీ, జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఖానాపురం

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షులు కాసుల రాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కషిచేసిన స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాణి, పంచాయతీ కార్యదర్శులు సట్ల సుప్రజ, ప్రవీణ, దోమల రజిత, కనకం శ్యామల, తిప్పని చేరాలు, పల్లకొండ చంద్రశేఖర్, పోశాల యుగేందర్, మహమ్మద్ హుస్సేన్, , అంబటి వరుణ్ కుమార్, బొడ బాలు, చిట్టే హైమా, పులి స్రవంతి, అబేదా బేగం, బానోతు దివ్య, భూక్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రమైన చెన్నారావుపేటలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలో అన్ని గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడారు.

బుధవారం జరిగిన ఉన్నత అధికారుల సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసు క్రమబద్ధకరిస్తామని త్వరలో కమిటీ వేసి రెగ్యులరైజ్ చేస్తామని చెప్పడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజు, ఏపీఓ అరుణ, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు షకీల్, సత్యనారాయణ, శ్రీనివాస్, మమత జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వీరన్న, నిట్టు, శ్యామ్ ప్రసాద్, శ్రవణ్, భరత్, అవినాష్, సాంబరాజు, మాలతి, స్వరాజ్యం తదితరులు పాల్గొనడం జరిగినది.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-నల్లబెల్లి

రోజురోజుకు పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ కొత్తపల్లి ఝాన్సీ, వలబోజు శ్యామలాదేవి అన్నారు. మండలంలోని లెంకాలపల్లి, గొల్లపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈనెల 20 నుండి జూన్ 5వరకు నిర్వహించే మేరీ లైఫ్ మేరా స్వేచ్ఛ షేహర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆకుల సునీత, గాదం రాజన్న కొత్తపల్లి రజిని, లెంకాలపల్లి ఉప సర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, రైతు సంఘం నాయకులు మేకల సాంబయ్య, వార్డు సభ్యులు ఐలయ్య, ఆకుల సాంబారావు, ఓదెలు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రామకృష్ణాపురం గ్రామశివారులో నల్లరాంరెడ్డి, నల్ల సాయి రెడ్డి, గూడ శ్రీనివాస్, పెండ్లి సుధాకర్ రెడ్డి అలాగే నల్ల జనార్దన్ రెడ్డి ల వ్యవసాయ భూములలో గల ఎండిపోయిన మొక్కజొన్న చొప్ప ప్రమాదవశాత్తు అంటుకోని మంటలు చెలరేగాయి. స్థానికులు గమనించి దామెర పోలీసులకు సమాచారం అందించిన అందించడంతో వెంటనే స్పందించి దామెర ఎస్ఐ రాజేందర్ పరకాల ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు అదుపు చేశారు. ఈ కార్యక్రమంలో దామర పోలీసులు, పరకాల ఫైర్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

హరితహారం విజయవంతానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఈజీఎస్ ఏపీడి వసుమతి

నవతెలంగాణ-ఖానాపురం

ఎనిమిదో విడత హరితహారం విజయవంతానికై తగిన ప్రణాళికల సిద్ధం చేయాలని ఏపీ డి వసుమతి అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏపిడి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఊరురా నర్సరీలలో మునగ చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మొక్కలను కాపాడేందుకు తగిన చర్యలు నిరంతరం చేపట్టాలని అన్నారు. హరితహారం కార్యక్రమంలో ప్రతిఊరుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయ దానికి ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు ప్రణాళిక లను రూపొందించాలని అన్నారు. దీనితోపాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతిరోజు వందమంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించాలని అన్నారు. పనులకు సంబంధించి ఏ రోజు కారోజు ఎన్ఎంఎంఎస్ యాప్ నందు నమోదు చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుమనవాని, ఏపీఓ సునీత, ఈసీ అరుణ్ కుమార్, పిఏ వీరబాబు, రవి, మండలంలోని పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వమని కొనియాడారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని ఊరురా వరి ధాన్యం, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చెల్లించే మద్దతు ధరకు రూ.1962కు కొనుగోలు కేంద్రాలలో ప్ర తీ రైతు విక్రయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చట్టపల్లి మురళీధర్‌రావు, కొండైలుపల్లి సర్పంచ్ మామిండ్ల మోహన్ రెడ్డి, ఎంపీటీసీ జన్ను జయరావు, సర్పంచులు, ఉప సర్పంచ్ లతా నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ బత్తిని మహేష్, కొనుకటి వీరమల్లు, చిన్నమల్ల నరసయ్య, ముత్యాల సాంబయ్య, భూక్య దేవసింగ్, శ్రీపతి కొమురయ్య, మంద రాజిరెడ్డి, సీఈఓ నాగెల్లి మొగిలి, వార్డు సభ్యులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతిభను కనబరచాలి

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థినీ, విద్యార్థులు విద్యపై దృష్టి సాధించి తమలో దాగివున్న ప్రతిభను కనబరచాలని కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ బొట్టు సురేష్ సూచించారు. బుధవారం మండలంలోని శాతాపురంలో విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామ విద్యాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్య ప్రాధాన్యత పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.మల్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో బొట్టు సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులు, యువత తమ జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యం, మార్గనిర్దేశం లేకపోవడం వలన తప్పటడుగులు వేస్తూ తమ అందమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి అందుకు అనుగుణంగా ఆనందమైన, ఆదర్శవంతమైన గొప్ప జీవితం సాధించడానికి, లక్ష్య సాధనకు సరైన మార్గనిర్దేశం ఎంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో వివిధ రంగాలపై అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు బొట్టు శ్రీధర్,పసులాధి ప్రశాంత్, పంచాయితీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

వాణిజ్య తరహాలో సేవలు అందిస్తున్నాం
డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థల బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులతో పోటీ పడుతూ తమ ఖాతాదారులకు అదే తరహా సేవలు అందిస్తూన్నామని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంకును సందర్శించారు. ఈ మేరకు బ్యాంకు లావాదేవీలు, ఇతర వివరాలు బ్యాంకు మేనేజర్ మహబూబ్ బీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ సహకార బ్యాంకుకు, వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్)ను బలోపేతం చేయడమే లక్ష్యమని, రైతులకు రుణాలు, రాయితీలు వంటి అనేక సేవలు చురుగ్గా సాగుతున్నాయన్నారు. బంగారు ఆభరణాల పై ఋణ సదుపాయం కూడా అందుబాటులో ఉందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మహబూబ్ బీ, అసిస్టెంట్ మేనేజర్ ఫయాజ్, సీఈఓ మగ్దుం అలీ, సూపర్ వైజర్ క్రిష్ణ కాంత్, సిబ్బం ది కార్తీక్, వెంకట్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచెర్ల గ్రామానికి చెందిన పాశం గోపయ్య మాతృమూర్తి, శతాధిక వద్ధురాలు పాశం నర్సమ్మ(105) బుధవారం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు తానంచెర్ల చేరుకొని నర్సమ్మ మృత దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రామడుగు అచ్యుతరావు, దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బదీలీ పై వెళ్ళిన వైద్య అధికారులకు సన్మానం

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందినప్పుడు అ ఉద్యోగికి కలిగే ఆనందం వెలకట్టలేని దని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఆస్పత్రి సూపర్‌డెంట్ టి.రాజేష్, లంబాడీ హక్కుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌లు అన్నారు. స్థానిక కమ్యూనిటీ హాస్పిటల్ వైద్య అధికారిగా సుదీర్ఘ కాలం పని చేసి ఇటీవల బదిలీ పై వెళ్ళిన వైద్య అధికారులు జి.రాణాప్రతాప్, చైతన్య, మహిరాజ్, ల్యాబ్ టెక్నీషియన్ ఉమలకు బుధవారం స్దానిక సివిల్ హాస్పిటల్‌లో శాలువలు కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం లంబాడీ హక్కుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు అందించడానికి వైద్య అధికారులు చేసిన కృషి మరువలేనిదని, మండల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వారికి మొమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ జి.లక్ష్మణ్ నాయక్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు టి.విజయ్, వైద్యులు,సిబ్బంది హన్మంతరావు, సాయిలక్ష్మీ, పి.జ్యోతి, రమాదేవి, శాంత, స్రవంతి, నాగమణి, సరిత ఫార్మసిస్ట్ జ్యోతి, ప్రవీణ, ఉషారాణి, విలియమ్, తార, సుందర్, సరోజ, పుష్మమ్మ, వీరేందర్, వినోద్, భావ్ సింఘ్, ప్రవీణ్, ఎల్లయ్య, సాదికా బేగం, షమీనా, గోరి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ డే కార్యక్రమం

నవతెలంగాణ-గూడూరు



గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చంద్రుడు సెంటర్‌లో ఏపూర్ శివనాయక్ తండ, చంద్రు గూడెం, దస్తుడు తండా అంగన్వాడి కేంద్రాలలో బుధవారం ప్రీ స్కూల్ డే నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని పాఠశాలకు వెళుతున్న ఐదు సంవత్సరాల పూర్తి అయిన వారందరికీ సర్టిఫికెట్లను మహబూబాబాద్ జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి అందజేశారు. అనంతరం సెంటర్లలో మిషన్ లైవ్ కార్యక్రమంలో భాగంగా రోజు వారీగా తీసుకోవాల్సిన పోషకాలు, ప్లాస్టిక్ నివారణ, మంచినీటి వినియోగం ఇంకుడుగుంతల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నీలోఫర్ ఆజ్మీ, సూపర్వైజర్ కళావతి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, యశోద, ప్రకృత, మంగమ్మ కవిత, సువర్ణను పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం అందేదెప్పుడో..?

సాయం కోసం ఎదురుచూపులు - అన్నదాతలకు తీరని నష్టం

నవతెలంగాణ-తొర్రూరు

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దాదాపు రెండు నెలలుగా వస్తున్న పరిహారం అందక రైతులు ఎదురుచూస్తున్నారు. గత మార్చి 16 నుండి 21 వరకు కురిసిన తొలి విడత వర్షాలపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందించారు. కానీ ఇంతవరకు పరిహారం మాత్రం అందలేదు. ప్రభుత్వం రైతుల ఖాతాలు,ఫోన్‌నెంబర్లు తీసుకుంది. నేరుగా బ్యాంకు ఖాతాలకే పరిహారం బదిలీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇదిలా ఉండగా మరోసారి వడగళ్ల వర్షాలతో భారీగా పంట నష్టం సంభవించింది. ఈ పంట నష్టానికి సంబంధించిన వివరాలు మాత్రమే ప్రభుత్వానికి పంపించగా పరిహారాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అయితే రెండు, మూడో విడత పంట నష్ట పరిహారానికి ఏలాంటి మార్గదర్శకాలు రాలేదని తెలుస్తుంది. వీటిని కాదని మొదటి విడత పరిహారం అందిస్తే రైతుల నుంచి వ్యతిరేకత వస్తుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రెండు, మూడో విడత పరిహారం కోసం మొదటి విధిత పరిహారం కూడా నిలిపి వేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

తొర్రూరు డివిజన్లో పంట నష్టం...

పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో పంట నష్టం భారీగానే జరిగింది. చిన్నగూడూరు మండలంలో ఐదు ఎకరాల 10 గుంటలలో 11 మంది రైతులు పంట నష్టపోయారు. అలాగే మరిపెడ మండలంలో 53 ఎకరాల 36 గంటల్లో 81 మంది, నరసింహులపేట మండలంలో 423 ఎకరాల 39 గుంటల్లో 321 మంది, నెల్లికుదురు మండలంలో 1109 ఎకరాల ఆరు గుంటల్లో 1590 మంది, దంతాలపల్లి మండలంలో 994 ఎకరాల 12 గుంటల్లో 867 మంది, తొర్రూరు మండలంలో 1474ఎకరాల 21గుంటల్లో 1270 మంది, పెద్దవంగర మండలంలో 3018 ఎకరాల 24గుంటల్లో 3291 మంది రైతులు పంట నష్టపోయినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు అందజేశారు.



నష్టపరిహారం ఇస్తారా..? లేదా..? : జన్నపురెడ్డి సోమిరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు, తొర్రూరు

ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో కళ్ళముందే నీటిపలైపోయింది. ప్రభుత్వం పరిహారం అందిస్తామని ప్రకటించడంతో రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నివేదికలు అందిన మరుసటిరోజే ఖాతాల్లో జమ అవుతుందని ప్రకటించిన ప్రభుత్వం రెండు నెలలు గడిచిన నష్టపరిహారం మాట ఎత్తడం లేదు. అసలు పరిహారం ఇస్తారా..? లేదా ..? ప్రభుత్వం ప్రకటించాలి. రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పరిహారం చెల్లించండి : మహమ్మద్ యాకోబు, సీపీఎం మండల కార్యదర్శి, తొర్రూరు

పంట నష్టం జరిగి రెండు నెలలు కావస్తున్న పరిహారం అందక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిహారం అందితే రైతులకు కొంతమేర ఉపశమనం కలుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.



పంట నష్టం నివేధికలు అందించాం : కె.ఎస్.కుమార్ యాదవ్, వ్యవసాయ శాఖ మండల అధికారి, తొర్రూరు

డివిజన్లో మూడు విడుతలుగా జరిగిన పంట నష్టాన్ని క్షేత్ర స్థాయిలో సర్వేలు చేసి నివేధికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాం. రైతులు ఆందోళన చెందవద్దు, త్వరలో పరిహారం అందుతుంది. పరిహారం అందగానే పంపిణీ చేస్తాం.

పద్మశాలీ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవంగర



పద్మశాలి మండల నూతన కమిటీని బుధవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నికకు పద్మశాలి జిల్లా నాయకులు పెండెం రమేష్, కందగట్ల సోమశేఖర్, చిట్యాల శంకర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. మండల అధ్యక్షుడిగా రాపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా సదానందం, వేముల వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆడెపు సంజీవ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. రాబోయే రోజుల్లో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని, సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.తమ నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు, నాయకులు కస్తూరి పులేందర్, కోట లక్ష్మీనారాయణ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ విగ్రహం ధ్వంసం

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలోని రైల్వే, బస్సు స్టేషనులకు వెళ్ళే మార్గంలో ఉన్న నెహ్రూ విగ్రహం ప్రమాదవశాత్తు లారీ ఢీకొని ధ్వంసం అయింది. స్థానికుల కథనం ప్రకారం రాత్రి సమయంలో నెహ్రూ కూడలి మూల మలుపు వద్ద మంగళవారం అర్ధ రాత్రి సమయంలో ఓ లారీ డ్రైవర్ లారీనీ రివర్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు నెహ్రూ విగ్రహం ధ్వంసం అయింది. సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్‌ల అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ధ్వంసం అయిన విగ్రహన్ని పరిశీలించి నెహ్రూ విగ్రహం ధ్వంసానికి కారకులైన లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని స్దానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. విగ్రహాన్ని పరిశీలించిన వారిలో కాంగ్రెస్ నాయకులు టి.కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, పసుపులేటి రామారావు, పర్తియా, నవీన్, సుందర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఆవేన్స్ ప్లాంటేషన్స్‌తో వేల రూపాయల ప్రజాధనంతో మొక్కలు నాటి సంరక్షించేందుకు ఏర్పాట్లు చేసింది. బుధవారం మండల కేంద్రంలోని శివారు చేపురు తాండలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న హరితహారం మొక్కలు అగ్నికి అయ్యాయి. గ్రామపంచాయతీ పరిధిలోని సిబ్బంది మొక్కలను సంరక్షించే బాధ్యత రహితంగా ఉండడంతో పాటు రైతుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ఇరువైపులా ఉన్న హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ప్రభుత్వం ఎంతో ప్రజాధనాన్ని వెచ్చించి నాటిన మొక్కలు బూడిద పాలు అయ్యాయని మండల ప్రజలు మండిపడుతున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులు మద్యం సేవించి ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, సరైన పత్రాలు దగ్గరలో ఉంచుకోవాలి అని అన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాము తదితరులు ఉన్నారు.

ఎలుకల మందు తాగి వివాహిత మృతి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పడమటి తండాకు చెందిన తేజవాత్ పావని (25) గత వారం రోజుల క్రితం ఎలుకల మందు సేవించగా ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై దిలీప్ తెలిపారు. పడమటి తండాకు చెందిన తేజవత్ సుమన్‌కు మహేశ్వరానికి చెందిన భూక్య పావనితో వివాహం మైంది. గత వారం రోజుల క్రితం అత్త బుజ్జితో కోడలు పావని గొడవపడి క్షణికావేశంలో ఎలుకల మందు తాగగా చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలు తండ్రి వీరేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
గురువారం 25 మే 2023

వడదెబ్బతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మతిస్థిమితం లేని వ్యక్తి వడదెబ్బకు గురై మృతిచెందాడు. ఈ ఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా గోవిందరావుపేట మండలం మచ్చాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్ఐ సీహెచ్ కరుణాకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..ఆత్మకూరు మండలం నాగయ్యపల్లెకు చెందిన పోగుల ప్రభాకర్(62)కు మతిస్థిమితం సరిగా లేదు. ఈనెల 21న ఆదివారం ఆత్మకూరు నుంచి నల్లబెల్లి బంధువుల వద్దకు వెళ్లిన ప్రభాకర్ అటు నుంచి ఇంటికి వెళ్తున్నానని చెప్పి మచ్చాపూర్ వైపు వచ్చాడు. ఎండలు విపరీతంగా ఉండటంతో డిహైడ్రేషన్‌కు గురై మృతిచెందాడు. స్థానికులు గమనించి కటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబీకులకు అప్పగించారు.

జూన్ 4న సీపీఐ బహిరంగ సభ

నవతెలంగాణ - ములుగు

జూన్ 4 న కొత్తగూడెంలో జరిగే సిపిఐ పార్టీ బహిరంగ సభ పోస్టర్స్, కరపత్రాలను జిల్లా కేంద్రంలో సిపిఐ నేతలు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున రావు, ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వ మతోన్మాద, కార్పోరేట్ విధానాలను, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియచేయాలనే లక్ష్యంతో ఈ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. అందుకు లౌకిక ప్రజాస్వామ్య వాదులు, కార్మికులు, ఉద్యోగులు, బుడుగు, బలహీన వర్గాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, పోడు సాగుదారులు, గుడిసె వాసులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ములుగు, వెంకటాపూర్ మండల కార్యదర్శులు బండి నర్సయ్య, ముత్యాల రాజు, కార్మికులు పైడి, రఘు,కేతపాక సుమన్, నరేష్,రవి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అప్రమత్తతే అసలైన ఆయుధం

మార్కెట్ లో నకిలీల బెడద.

ఎరువులు, విత్తనాలపై అవగాహన అవసరం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల వ్యాప్తంగా రైతులు వానాకాలం పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు.దుక్కులు దున్ని, పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు.విత్తనాలు,ఎరువులను కొనుగోలు చేస్తున్నారు.అయితే మార్కెట్ లో నకిలీల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు అప్రమత్తంగా లేకుంటే మోసపోయే ప్రమాదం ఉంటుంది.ఈ నేపథ్యంలో రైతులకు అప్రమత్తతే అసలైన ఆయుదమని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. అధిక లాభాల కోసం విత్తనాల, ఎరువుల యజమానులు నకిలివి అంటగట్టే అవకాశాలు ఉన్నాయి కావున అప్రమత్తత అవసరం.

వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి.విక్రయదారు ఇచ్చే కరపత్రాలను తీసుకొని వాటిలో పేర్కొన్న అంశాలను చదవాలి.బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలి.బిల్లుపై విక్రయదారు పెరు, కేంద్ర,రాష్ట్ర అమ్మకపు పన్ను నెంబర్, రైతు పెరు, గ్రామం పెరు, విక్రయదారు సంతకం తేదీలు,రకం పెరు, బ్యాచ్ నెంబర్, రకం పెరు, గడువు తేదీలు, నికర తూకం, కంపెనీ పెరు ఉన్నాయో లేవో సరిచూసుకోవాలి. ఎఅరువు పద్దతిలో కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి. లూజుగా ఉన్న మందులు, పగిలిన ప్యాకెట్లు, తెరిసిన డబ్బాల నుంచి విత్తనాలు కొనద్దు.కొనుగోలు చేసే విత్తన ప్యాకెట్, సిసా, సంచి, డబ్బాలపై సిలు ఉందొ లేదో నిర్ధారించుకోవాలి.కొనుగోలు చేసిన సరుకును డీలర్ వద్దే తూకం వేయించాలి.విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట కాలం పూర్తియ్యే వరకు దాచిపెట్టుకోవాలి.విత్తనాలు కొనుగోలు చేసి ఇంటికి తెచ్చిన తరువాత మొలక శాతాన్ని చూసుకోవాలి.మొలక శాతం సంతృప్తికరంగా ఉంటేనే విత్తనాలుగా వాడుకోవాలి. మొలకెత్తే దశ, పూత దశలో పంటలో లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలి.డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి.మిషన్ కుట్టుతో ఉన్న ఎరువుల సంచులనే కొనాలి.ఒకవేళ చేతికుట్టు ఉంటే సీసం సిల్ ఉందొ లేదో చూసుకోవాలి.ప్రామాణిక పోషకాల వివరాలు, ఉత్పత్తి చేసిన సంస్థ, ఉత్పత్తి దారుడి పెరు ఉంటేనే కొనాలి.చిల్లులు పడి చిరిగిన ఎరువుల బస్తాలను కొనొద్దు.అన్యపదార్థాలు కలిస్తే ఆ ఎరువు కల్తిగా గుర్తించాలి.కొనుగోలు సమయంలో డీలర్ రికార్డులో రైతు విధిగా సంతకం చేయాలి.ఎరువుల నాణ్యతపై అనుమానం ఉంటే వెంటనే వ్యవసాయశాఖ అధికారి సహకారంతో ఎరువులను పరీక్షలకు పంపించాలి.

పురుగుల మందుల విషయంలో...

వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకే పురుగుల మందులు కొనాలి. పురుగుమందు డబ్బాలపై డైమండ్ ఆకారంలో పురుగుమందు స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి.అత్యంత విషపూరితమైతే ఎరుపు రుగు, విషపూరితమైతే నీలం రంగు, స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులుంటాయి. పురుగుమందులు రెండుమూడు కలిపి వాడతారు.వాడిన డబ్బాలు, సీసాలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చి పెట్టాలి. పురుగుల మందుల వాడకానికి వినియోగించిన పాత్రలను ఇతర అవసరాలకు వినియోగించవద్దు.



పలిమెల వాలీబాల్ జట్టు హవా...

నవతెలంగాణ-పలిమెల

సిఎం కప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లాస్తాయి వాలీబాల్ పోటీలలో పలిమెల వాలీబాల్ జట్టు హవా చూపింది. హోరా హెహోరీ గా తలపడి వాలీబాల్ పోటీలో పలిమెల జట్టు గెలుపొంది రాష్ట్రస్తాయికి ఎంపికైంది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చల్లా ప్రకాశ్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రం లోనే నెంబరు వన్ గా ఉండి గెలుపొందాలని సిఎమ్ కప్‌ను సాధించాలని ప్రజలు, అధికారులు క్రీడాకారులను కోరారు.



వద్దులకు దుస్తులు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మంగపేట

బుదవారం తన పెళ్లి రోజును పురష్కరించుకోని జిల్లా వైద్యాధికారి ఆలెం అప్పయ్య మండల కేంద్రంలోని కస్తూరిబాయి వద్దాశ్రమంలోని వద్దులకు దుస్తులు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. సాయంత్రం స్థానికి వైద్య బంధంతో వద్దాశ్రమం చేరుకున్న అప్పయ్య సమక్షంలో కేక్ కట్ చేసి పెళ్లి రోజు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెళ్లి రోజును ఆడంబరంగా కాకుండా నిరాడంబరంగా వద్దాశ్రమంలోని వద్దుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం వారికి దుస్తులు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొమరగిరి సామ్రాజ్యం, వర్తక సంఘం అధ్యక్షుడు కేశవరావు, ఇంచార్జ్ కంకటి శరత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరులో ఇటీవల మృతి చెందిన నరెడ్ల పెద్ద బుజ్జీ, బొల్లి రహమాన్ ల దశదిన కర్మల సందర్భంగా గ్రామానికి చెందిన శ్రీలక్ష్మినరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ఈశ్వరచంద్ రామానుజ దాసు బియ్యం నిత్యావసరాలను అందించారు. బుదవారం ఆయా కుటుంబాలను పరామర్శించి తమ ఆధ్వర్యంలోని సేవా ట్రస్టు పేదలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామంలో ఎవరైనా దాతలుంటే ఆ కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. నూతులకంటి ఈశ్వర్ చంద్, దిడ్డి నరేష్, గడ్డం చిరంజీవి, భాషబోయిన సతీష్, బర్పటి సతీష్ లు పాల్గొన్నారు.

శుభకార్యానికి హాజరైన జడ్పీ చైర్మన్



నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ గ్రామలో బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి దోగ్గెల సుధాకర్ కూతురు వెన్నెల శుభకార్యానికి బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోలుసాని లక్ష్మీ నరసింహారావు సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి చెల్పూర్ గ్రామ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు ఎంపీటీసీలు చెన్నూరి రమాదేవి మధుకర్ పొనగంటి సుధర్మ మలహాల రావు మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న మాజీ ఎంపీటీసీ దాసర రవీందర్ పిన్నింటి.మాధవరావు. సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్, వంశీనాయుడు, గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేస్తాం

జిల్లా ఇన్‌చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి జిల్లా ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ములుగు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జిల్లా కార్యవర్గ, జన సంపర్క్ అభియాన్ కార్యక్రమ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేశాస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రము లో శక్తి కేంద్రంలో బూత్ స్థాయిలో నరేంద్రమోడి నాయకత్వంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వాటి వల్ల ప్రజలకు ఏం విధమైన లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆజ్మీర కష్ణ వేణి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపు రమేష్, గాజుల కష్ణ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పోదెం రవీందర్, కర్రా సాంబశివ రెడ్డి, శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, వనబంధు రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, దొంతి రెడ్డి రవిరేడ్డీ, చల్లూరి మహేందర్, జాడి రామరాజు, దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు జినుకుల కష్ణా కర్, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు రాయకంటి పరమేశ్వర్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు చందా జ్యోతి, మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా, దేవెందర్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ దొర పాలన మనకొద్దు : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

కుటుంబం కోసం అవినీతిపాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన సీఎం కేసీఆర్ పాలన మనకు వద్దని, నిరుపేదల సంక్షేమం కోసం దేశం కోసం పనిచేసే నరేంద్ర మోడీ పాలన వస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అన్నారు. బుధవారం మండలంలోని కేశవపూర్ గ్రామంలో కార్యకర్తల సమావేశంలో జవహర్ లాల్ మాట్లాడారు. మాయ మాటలతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్ మరోసారి ఎన్నికలు సమీపిస్తున్న వేళ హామీలు ఇవ్వడానికే పరిమితం అవుతున్నాడు తప్ప గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని దుస్థితిలో ఉన్నాడని అన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, నిరుపేదలు, రైతుల సమస్యలను పరిష్కరించలేని కేసీఆర్ బారాస పేరుతో దేశాన్ని ఉద్ధరించేందుకు సిద్ధమవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ప్రజలు తిరస్కరిస్తున్నారని గమనించిన కెసిఆర్ దొంగనాటకాలకు తెరలేపుతూ హామీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు బెల్లంకొండ వినోద్, కేశపూర్ బూత్ అధ్యక్షులు పైడాకుల మల్లేష్, పచ్చిమట్ల తిరుపతి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అజ్మీర వంశీ, బావ్ సింగ్ పల్లి గ్రామ కమిటీ సభ్యులు అజ్మీర నవీన్, అజ్మీర రాజు తదితరులు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్‌తో అన్ని వర్గాలకు న్యాయం

అధికారంలోకి రాగానే అమలు చేస్తాం

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ ఇటీవల యువ సంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్ లో ప్రకటించిన అంశాలు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేవిధంగా ఉన్నాయని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు.కర్ణాటక రాష్ట్ర ఇంచార్జి వ్యవహరించి, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు కషి చేసి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన శ్రీదర్ బాబుకు మల్హర్, కాటారం, మహాదేవ్ పూర్, మహాముత్తారం,పలిమేల మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్,మహిళ నాయకురాళ్లు నాగులమ్మ నుంచి కాటారం వరకు బైక్ ర్యాలీలో వేలాది మంది ఘన స్వాగతం పలికి, పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రోడ్ షో ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు రూ.25వేలు ఇస్తూ అమరవీరుల గౌరవ పింఛన్. ఉద్యమంలో పాల్గొన్న యువతపై కేసులు ఎత్తివేసి జూన్ 2న వారిని తెలంగాణ ఉద్యమ కారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేత, మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మొదటి సంవత్సరంలో ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ బ్యాంక్ లాగ్ పోస్టుల భర్తీ, ప్రతి ఏడాది జూన్ 2నాటికి అన్నిశాఖల్లో ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెల రూ.4వేలు నిరుద్యోగ భృతి చెలిస్తామన్నారు.ప్రత్యేక చట్టంతో టిఎస్ పిఎస్సి ప్రక్షాళన చేసి యుపి ఎస్సి తరహాలో పునరుద్దరణ. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్టంగా తెలంగాణను తీర్చి దిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ఏర్పాటు చేసి, ఏడు జోన్లలో ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చెంజ్ లను ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పడం. ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రయివేటు కంపెనీలలో తెలంగాణ యువతకు 75శాతం రిజర్వేషన్లు కల్పన. విద్యఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణ సదు పాయ కల్పన, ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజంట్ల నియంత్రణ, గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాధి కల్పనతో పాటు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ ఇడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులందరికి పిజు రియంబర్స్ మెంట్ తోపాటు పాత బలాయిలు పూర్తిగా చెల్లిస్తామన్నారు. పాలమూరు,తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ యూనివర్సి టీలుగా మార్చడంతోపాటు ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ లలో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీల ఏర్పాటు. బాసరలోని రాజీవ్ గాంధీ ట్రిబుల్ ఐటి తరహాలో నాలుగు నూతన ట్రిబుల్ ఐటిలను ఏర్పాటు చేస్తామన్నారు. అమెరికాలోని ఐఎంజి అకాడమీ తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. పోలీస్ ఎ ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాద్ లలో రెండు విద్యాలయాలను ఏర్పాటు చేసి 6వ తరగతి నుంచి పట్ట భద్రులైయ్యే వరకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. 18 సంవత్సరాలు పైబడి చదువుకొనే ప్రతి యువతులకు ఎలక్ట్రానిక్ స్కూటర్లు అందజేస్తామన్నరు. ఇవన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2023 పుస్తకావిష్కరణ



నవతెలంగాణ - ములుగు

జిల్లాలో పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, సామాజికవేత్తలకు తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య తన ఛాంబర్ లో రాష్ట్ర ప్రణాళిక శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ముద్రించి జిల్లాకు పంపిన తెలం గాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 పుస్తకంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పుస్తకం నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు , మేధావులకు, విద్యావేత్తలకు ఎంతో ఉపయోగపడుతుందని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, వివిధ పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ పుస్తకం ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతా పథకాల కార్యక్రమాల పూర్తి సమాచారాన్ని విశ్లేషిస్తుందని, రాష్ట్రం సాధించిన ప్రధాన విజయాలను ప్రముఖంగా పేర్కొనడం జరిగిందని, ప్రభుత్వ పాలనకు పారదర్శకత కల్పించడంతో పాటు బంగారు తెలంగాణ సాధనకు భవిష్యత్ మార్గాలకై సమగ్రమైన అధ్యయనం చేసే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. 311 పేజీలు ఉన్న ఈ పుస్తకంను అవసరమున్న వారు ముఖ్య ప్రణాళిక అధికారి (సిపిఓ) కార్యాలయంలో 150 రూపాయలు చెల్లించి పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి యం ప్రకాష్, జిల్లా పౌర సంబంధాల అధికారి యండి రఫీక్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల పట్ల వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్

పోరిక గోవింద్ నాయక్



నవతెలంగాణ - ములుగు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చే విధంగా కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని అలాంటి ఆలోచన విధాన్ననీ మార్చుకోవాలని లేని యెడల ఉపాధి హామీ కూలీల పక్షాణ వారికి న్యాయం జరగడం కోసం ధర్నా రాస్తారోకో చేయడానికైనా వెనుకాడెది లేదని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు.బుదవారం కొడిశల కుంట గ్రామ పరిధిలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం యొక్క పనులను పరిశీలించి ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు.ఈ సంధర్బంగా కూలీలు మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన పనులకు భిన్నంగా ఇపుడు పనులు ఉన్నాయని, అయినా కూడా కుటుంబ పోషణ కొరకు ఉపాధి హామీ పనులు చేస్తుంటే సరియైన సమయంలో డబ్బులు రాక ఇభందులు పడుతున్నామని, పని చేసే క్రమంలో పని చేసే క్రమంలో అలాంటి గత ఏడాది గడ్డపార, టెంట్, మంచి నీళ్ళు వసతి ఉండేదని గుర్తు చేశారు. కానీ ఈ సంవత్సరం కూలీల పట్ల వివక్ష ధోరణి అవలంబిస్తూ,ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కక్షపూరితంగా వ్యవహరిస్తుందని వారి గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అంచెలంచెలుగా నీరుగారుస్తు ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే డబ్బులు సరైన సమయంలో రాక ఇభందులకు గురి చేస్తోందిని అంతేకాకుండా పనిచేసే చోట మౌళిక సదుపాయాలు సైతం తొలగించి కూలీల పట్ల వివక్ష ధోరణి అవలంభిస్తోందని అన్నారు. ఇకనైనా కూలీల పట్ల వివక్ష ధోరణి మానుకోవాలని సూచిస్తూ లేని యెడల ఉపాధి హామీ కూలీల పక్షాణ ఎలాంటి పోరాటం చేయటానికి వెనుకాడేది లేదని ఆయన స్పష్టం చేశారు.

బస్టాండ్ సమీపంలోని చేతి పంపు మరమతు చేయించాలి

ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు

ముంజల బిక్షపతిగౌడ్



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ముందున్న చేతి పంపు పనిచేయకపోవడం వలన బస్టాండ్ దగ్గరలో ఉన్న చిరు వ్యాపారులు, టాటా ఏసీ, మ్యాజిక్ డ్రైవర్లు బస్టాండ్ కి వచ్చే ప్రయాణికులు ఎండాకాలం దప్పా ప్రయాణికులు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బోరు రిపేరు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అధికారులు కోరారు. బుధవారం బస్టాండ్ వద్ద ఉన్న చేతి పంపును పరిశీలించిన బిక్షపతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికైనా చేతి పంపును రిపేరు చేయాలని కోరారు. ఇది ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులు, అధికారుల పట్టించుకోకపోవడం చాలా బాధాకర విషయమని ముంజల బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండె మీది వెంకటేశ్వర్లు, కల్వల సంజీవ, రమేష్, కనకం దేవదాసు, దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం...

ఆందోళనలో రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో పిఏసిఎస్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం సేకరణలో నిర్వాహకులు జాప్యం చేస్తున్నారు.లారీలు సకాలంలో రావడం లేదని, రైస్ మిల్లుల అలెర్ట్ లేదని కుంటి సాకులు చెపుతూ దాటవేస్తున్నారని బుధవారం మండలంలోని అడవాలపల్లి గ్రామంలో ఏర్పాటు కొనుగోలు కేంద్రంలోనే స్థానిక రైతులు నిరసన,ఆందోళన చెప్పట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు వరి ధాన్యం కొనుగోలులో జాప్యం చేయడంతో తాము రాత్రి ,పగలు నిరీక్షణ చేస్తున్నట్లుగా చెప్పారు.కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను వారం రోజులైన తరలించడం లేదని, లారీల కొరత, మిల్లర్ల అలెర్ట్ కొరత ఉందని నిర్వాహకులు చెప్పుతున్నట్లుగా వాపోయారు.వాతావరణ మార్పులతో ఎప్పుడు వర్షం పడుతుందో తెలియక రైతులు సతమతమవుతున్నారు. కొనుగోలు చేసినటువంటి ధాన్యం త్వరగా తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.లేదంటే ప్రధాన రోడ్డుపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై జీఎం సమీక్ష



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జిఎం కార్యాలయంలో బుధవారం ఏరియా జిఎం బళ్లారి శ్రీనివాసరావు ఏరియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక మైన్స్ రెస్క్యూస్టేషన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. కంపెనీ ఆదేశాల మేరకు స్థానికులకు, సింగరేణి ఉద్యోగులకు ఆటల పోటీలు, సాంస్కృత పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జి ఎం వెంకటయ్య, ఏజీఎం లు ఎన్. రామలింగం, ఎస్. జోతి, ఏ ఎస్ ఓ జి. ఎల్. ప్రసాద్, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ ఎస్.వి రావు, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, వివిధ గనుల మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

5 లీటరల గుడుంబా పట్టివేత



నవతెలంగాణ-మహదేవపూర్:

మండలంలో 5 లీటర్ల గుడుంబాను పోలీసులు పట్టుకున్నారు. మండల కేంద్రానికి చెందిన బోడ లక్ష్మీ ఇంట్లో గుడుంబా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారంతో ఎస్సై భవానీ సేన్ ఆధ్వర్యంలో బుధవారం సదరు వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించి 5 లీటర్ల గుడుంబా ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరిలించి బోడ లక్ష్మీ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఉపేంద్ర, పోలీసులు తిరుపతి పాల్గొన్నారు.

ఓటమి విజయానికి నాంది....

జిల్లా అదనపు కలెక్టర్

టిఎస్ దివాకర



నవతెలంగాణ-భూపాలపల్లి

క్రీడలలో ఓటమి విజయానికి నాంది అని జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం కప్ 2023 బుధవారంతో ముగిశాయి. గత మూడు రోజుల నుండి వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులకు వివిధ క్రీడలను నిర్వహించారు. ముగింపు సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల మండలమైన పలిమెల జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో ప్రథమ స్థానంలో ఉండడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో మన జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చి రాష్ట్ర స్థాయిలో కచ్చితంగా ప్రథమ స్థానంలో నిలుస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. క్రీడాకారులు నియమ నిబంధనలతో ఉంటారన్నారు. గెలుపొందని విద్యార్థులు అధైర్య పడవద్దని ఓటమి విజయానికి నాంది అనే విధంగా ఉండాలని ధైర్యాన్ని నింపారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేసిన యువజన క్రీడల శాఖ అధికారిని శ్రీ బుర్ర సునీత ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, సి హెచ్ ఓ రాజయ్య క్రీడా కోచులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- ములుగు

అబ్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఐకెపి సెంటర్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గండి కల్పన బుధవారం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్లెల్ల ప్రభాకర్ మాజీ ఎంపిటిసి గండి కుమార్, డిపిఎం వేణుగోపాల్, డిపిఎం గోవింద్ చౌహన్, ఏపిఎం రవి, సిసి జోహార్, వివోలు కవిత, లావణ్య, కొమురెల్లి, ఉయ్యాల రవి,గాదె బాబు, తాటి జనార్ధన్, ముదిగొండ రాకేష్, బూర విక్రమ్,ఓదెల భాస్కర్, ఉయ్యాల అనిల్, భాస్కర్, కుమార్ , మట్లపల్లి రాజకుమార్, కంచం రవి, చేమ్మల శీను, కోడూరి రవి, గాదే రాము, మోడం రమేష్, మల్లయ్య, సారయ్య, చేరాల తదితరులు పాల్గొన్నారు.